305 9ఇ

HYDERABAD EDITION

★

హైదరాబాదు
గురువారం
19-3-1981

THE ANDHRA PATRIKA
(Regd. No. H/HD 231)
Licenced to Post
(Without Prepayment)

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

హైదరాబాదు ఎడిషన్
సంపుటం: 67
సంచిక: 342
పుటలు 6
వెల: 40 పైసలు

శుభము నూనవత్రిక
భారతి
చదవండి

ఆంధ్రసచిత్ర వారపత్రిక
10-4-81 సంచిక
ఉగాది సంచిక నుంచి
ఇంద్ర సింహాసనం
శ్రీమతి సి. ఆనందరామం
కొత్త తరహా నవల ప్రారంభం

రిజర్వేషన్లవిధానాన్ని బలపరుస్తూ లోక్‌సభ ఏకగ్రీవ తీర్మానం

న్యూఢిల్లీ, మార్చి 18: రాజ్యాంగంలో పేర్కొనబడిన రిజర్వేషన్ల విధానాన్ని బుధవారం లోక్‌సభ ఏకగ్రీవంగా సమర్థించింది. దానికి తన కట్టుబడివున్నట్లు ప్రకటించింది రాత్రి ప్రొద్దుపోయాక ఇందుకు సంబంధించిన తీర్మానానికి సభ్యులంతా విలబడి ఒక్కసారిగా తమ ఆమోదం ప్రకటించారు. ఇలా సభవారంతా తీర్మానాన్ని ఏకగ్రీవంగా సమర్థించడం అపూర్వం. 1962లో చైనా దురాక్రమణను ఎదుర్కోడానికి జాతి కృతనిశ్చయాన్ని సభవారు ఇలాగే వెల్లడించారు.

గుజరాత్‌లోను, రాజస్థాన్‌లోను, దేశంలో తదితర ప్రాంతాలలో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళనను హరిజనులు అదివాసులపై దాడిగా ఇంటర్‌ప్రిట్ చేస్తూ [పి. ఏ. వా.] అభివర్ణించారు. సభవారిలో అభిప్రాయం గూడ ఇలానే ఉన్నట్లు ఎనిపించింది.

హరిజనులు, అదివాసుల పై జరుగుతున్న అత్యాచారాలు, హింసాకాండ, అమ్రుత్యువులు లాంటి సంఘటనలు భారతీయ సంస్కృతికే విరుద్ధమైన చర్యలని సభవారు ఖండించారు.

మహాత్మాగాంధీ ఏ అహింసావిద్ధాంతానికి తమ జీవితాన్ని కూడా త్యజించారో ఆ అహింసా సిద్ధాంతానికి ఈ సంఘటనలు పూర్తి విరుద్ధంగా ఉన్నాయని సభవారు ప్రకటించారు

భారతీయ సదాచారాన్ని నిలబెట్టి, శాంతిని పునరుద్ధరించేందుకు, మానవులు ఎదిస్తితి వెలకట్టలు చేయడానికి ప్రతి పౌరుడూ తద్వారా లోకశ్రేయ కి రింది.

రిజర్వేషన్ల సమస్యపై శ్రీ రామ్‌విలాస్ పాస్వాన్ ప్రవేశపెట్టిన చర్చ 5 గంటలు సాగింది. ఇందులో రిజర్వేషన్లను సమర్థిస్తూ అన్ని పక్షాల సభ్యులు ప్రసంగించారు. ఎక్కువ మంది సభ్యులు ఆర్థిక ప్రాతిపదికపై రిజర్వేషన్లు కల్పించాలని తాము ఇటీవలచేసిన ప్రకటనను కట్టుబడి ఉన్నారని మన్నారు. బలహీన వర్గాలకు అవసరమైనంత కాలం అది కొనసాగాల్సిందేనని అన్నారు.

తీర్మానం అందరికీ ఆమోదయోగ్యమైందిగా ఉండాలని తొలుత బి. జె. పి. నాయకుడు శ్రీ అటల్ బిహారీ వాజపాయి సూచించారు. ప్రధాని చర్చ మధ్యలోకెళ్ళి మాట్లాడుకొని సూచించారు. ఆయన ఈ మాటన్న ఎక్కువైనదని, జాలియు నమ్మి క్య చేశారు.

శ్రీ పస్వాన్, శ్రీ రామావతార్ శాస్త్రి మొదట్లో ప్రతిపాదించిన తీర్మానం గుజరాత్‌లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మొదలైన ఆందోళన ప్రారంభించిన ఆందోళన ఎల్లప్పుడు, గుజరాత్, రాజస్థాన్, తదితర రాష్ట్రాలలో హరిజనులు అదివాసులకు ఉద్యోగాలలో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా సాగుతున్న ఆందోళనట్లు సభవారి ఆందోళనను మాత్రమే సూచిస్తుంది. తీర్మానానికి మార్పుగా మరో తీర్మానాన్ని ప్రతిపాదించడానికి వీలుగా సభ సంబంధించిన తాత్కాలికంగా సదలించారు.

రాజ్యసభకు ఇం.కాం. అభ్యర్థుల ఏకగ్రీవ ఎన్నిక

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాదు, మార్చి 18 రాజ్యసభకు జరిగే ఉప ఎన్నికలలో కాంగ్రెస్ [ఇ] అభ్యర్థులు ముగ్గురు శ్రీ ఎం. ఆర్. అప్పారావు, శ్రీ వై. ఇ. ఆర్. బలసుబ్బారావు, శ్రీ టి. చంద్రశేఖర రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు 20 న తేదీ లోపు ప్రకటింపబడుతుంది.

ఈ స్థానాలకు నామినేషన్లు దాఖలు చేసిన ఎనిమిది అభ్యర్థులలో ఇద్దరు అభ్యర్థులు శ్రీ ఎన్. ఆర్. వెంకటేశం, శ్రీ ఎన్. తులసీరాం ఇవ్వాళ తమ నామినేషన్ పత్రాలను ఉపసంహరించుకున్నారు.

కాంగ్రెస్ (ఇ) అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య ప్రదేశ్ కాంగ్రెస్ (ఇ) సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. ఏ. అజీజ్ చేసిన కృషిని అభినందిస్తూ ప్రభుత్వ ప్రధాన సచివుడు శ్రీ బి. టి. ఎల్. ఎన్. చౌదరి ఒక ప్రకటన చేశారు.

ముఖ్యమంత్రి అభినందన

రాజ్యసభకు పార్టీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యేట్లు చేయడంద్వారా మరోసారి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నాయకత్వంలో విశ్వాసాన్ని ప్రకటించినందుకు కాంగ్రెస్ (ఇ) శాసనసభ్యులకు ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య ధన్యవాదాలు తెలిపారు.

ఎన్నికైన అభ్యర్థులను ఆయన అభినందించారు. పార్టీ శాసనసభ్యులు గొప్ప సమైక్యతా భావాన్ని ప్రదర్శించినందుకు ఆయన సంతోషాన్ని వ్యక్తపరచారు. దీనివలన ప్రధాని కార్యక్రమాలను, విధానాలను రాష్ట్రంలో మరింత త్వరితంగానూ ఉధృతంగానూ అమలుపరచడానికి తమకు ఉత్సాహం లభిస్తోందని ఆయన అన్నారు.

పార్టీ కార్యకర్తలు, శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు ఇకముందు గూడ దురదృష్టవంతులైన పేదప్రజల సమస్యల పరిష్కారం లక్ష్యంగా, రాష్ట్రపభుత్వపరమైనా, ప్రజాభివృద్ధి సాధనలోనూ తోడ్పడగలరన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.



గినియా అధ్యక్షుడు శ్రీ అహ్మాది సెకూతూరేకు ఢిల్లీ పాలం విమానాశ్రయంలో స్వాగతం చెపుతున్న ప్రధాని శ్రీమతి గాంధీ.

ప్రతిపక్షాల మద్దతు లేకనే బి. జె. పి. అభ్యర్థి ఉపసంహరణ

హైదరాబాదు, మార్చి 18: ఇతర రాజకీయ పార్టీలు మద్దతు ఇచ్చి కైపల్ రెడ్డి చేసిన ప్రకటనపట్ల బి. జె. పి. నపట్టికీ భారతీయ జనతాపార్టీ రాష్ట్రాయం రాష్ట్రశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ బండారు పేటలో అభ్యర్థిని ఉపసంహరించుకున్న దత్తాత్రేయ అభ్యర్థిత్వాన్ని దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

దీనికి ఏ ప్రయోజనమూ బి. జె. పి. అభ్యర్థి మద్దతు విస్తారమని వాగ్దానం చేయలేదని శ్రీ దత్తాత్రేయ ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

కమ్యూనిస్టులు బి. జె. పి. అభ్యర్థిని బలపరచరు గనుక అందరం కలసి ఒక ఇండిపెండెంట్ అభ్యర్థిని బలపరచాలని వుంటుందని జనతా పార్టీ నాయకులు సూచించారని ఆయన తెలిపారు.

బి. జె. పి. ప్రజలకు ద్రోహం చేసిందని కొందరు జనతా పార్టీవారు అనడం పట్ల శ్రీ దత్తాత్రేయ విచారాన్ని వ్యక్తంచేశారు. "ఇలుపంటి దోరణిని అవలంబిస్తే ప్రతి పక్షాల మధ్య సమైక్యత గాని సహకారంగాని సాధ్యం కావని ఆయన స్పష్టం చేశారు.

అక్టోబర్ మాసాంతానికి సహకార సంస్థల ఎన్నికలు

హైదరాబాదు, మార్చి 18 రాష్ట్రంలో సహకార సంస్థల ఎన్నికలు అక్టోబర్‌లోగా పూర్తి చేస్తామని, సహకార శాఖ మంత్రి శ్రీ ఎన్. అమరవాద్‌రెడ్డి బుధవారం సాయంత్రం శాసనసభలో ప్రకటించారు.

తమ శాఖ పద్దులపై జరిగిన చర్చకు శ్రీ అమరవాదరెడ్డి సమాధానమిస్తూ, సహకార సంస్థల ఎన్నికలకు 60 రోజులు నోటీసు అవసరమని, ఆగస్టు 10 వ తేదీ నుండి ఆ కార్యక్రమం ప్రారంభం కానిలదని అన్నారు.

రాష్ట్రంలోని కొన్ని లోపాలు వున్నప్పటికీ సహకార రంగం ఎంతో ప్రగతిని సాధించిందని ఆయన చెప్పారు. నిజాయితీ, చిత్తశుద్ధి గల ప్రజా ప్రతినిధులు సహకార

(శీ వ పేజీ చూడుడు)

చెరకు కనీస ధర పెంచమని కేంద్రానికి రాష్ట్రం అభ్యర్థన

హైదరాబాదు, మార్చి 18: చెరకు కనీస ధర టన్నుకు రు. 185 నుంచి రు. 200 కు పెంచవలసిందిగా కేంద్రాన్ని కోరినట్లు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ నాదెండ్ల భాస్కరరావు బుధవారం సాయంత్రం శాసనసభలో తెలిపారు.

వ్యవసాయశాఖ పద్దు ప్రతిపాదనలపై సభలో జరిగిన చర్చకు సమాధానం చెబుతూ, రైతు ప్రతినిధులకు ఎక్కువ ప్రాతినిధ్యం లభించేట్లు పాలకుల బోర్డును పునర్వ్యవస్థీకరించాలని కేంద్రాన్ని కోరామని మంత్రి చెప్పారు. సానుభూతితో ఈ కోర్కెను ఎలిగీకరిస్తుందని కేంద్రం హామీ ఇచ్చిందని అన్నారు.

గ్రామాలలో రైతులు తమ సమస్యలు తెలియచేసేందుకు ప్రతి గ్రామంలో "గ్రామ వ్యవసాయాభివృద్ధి సంఘాలు" ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు.

సమర్థవంతం అయినట్టి అభివృద్ధి సంస్థలు ఎలిటే మార్గమేదిమిటం చేసిన "రైనింగ్ అండ్ విజిట్" లేదా ఎక్స్‌టెన్షన్ పథకాన్ని అమలు చేయడం సాధ్యంకాదని, రాయితీల వల్ల ఆదాయంలో వచ్చే నష్టాన్ని తాము మరో విధంగా భర్తీ చేసుకోవడానికి వీలైన పద్ధతిలో వాటిని ఉపయోగించుకోవడం ఇష్టపడుతుంటే ఆయన వివరించారు.

లోక్‌సభలో ప్రత్యేక బేరర్ బాండ్ల బిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ ఆయన సూచించారు. ప్రధాని చర్చ మధ్యలోకెళ్ళి మాట్లాడుకొని సూచించారు. ఆయన ఈ మాటన్నట్లు ఆయన హామీ ఇచ్చారు.

ఉచిత వైద్య సహాయం, ఉచిత విద్య, ఉచిత ఆహారం, ఉచిత వసతి గృహాలు మొదలైన పథకాలు కొనసాగించేందుకు ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని శ్రీ జార్జి ఫెర్నాండెజ్ (లోక్‌దల్), శ్రీ సోమనాథ్ చటర్జీ (మార్క్సిస్టు) చేసిన విమర్శలను మంత్రి ఖండించారు.

లోకల్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ, అయోధ్యాంశ కమిటీ తమ నివేదికలో గుప్తధనం పెరుగుదలకు ముఖ్య కారణాలలో ఒకటి పన్నులు ఎక్కువస్థాయిలో ఉండటమేనని పేర్కొన్నారు. తాను సమర్పించిన రెండు బడ్జెట్‌లలో ప్రత్యక్ష పన్నులను తగ్గించాలన్న సూత్రాన్ని తాను ఆధారం చేసుకున్నట్టు శ్రీ వెంకట్రామన్ తెల్పారు.

మంత్రి సమాధానం అనంతరం బేరర్ బాండ్ల బిల్లును సభవారు ఆమోదించారు. చర్చ అనంతరం బిల్లును సభలమోదించింది.

తోడేలుబారినుంచి తమ్ముని రక్షించిన 10 ఏండ్ల బాలిక

భోపాల్, మార్చి 18: పదేండ్ల బాలిక తన చిట్టితమ్ముని కాపాడడానికి తోడేలును చిలుకబాదిదానిపై ఎక్కి పారి చేసిన సాహసం దంతాన్ని శాసనసభ ఎంతో ఆసక్తితో విన్నది.

ఒక సాధారణ తీర్మానానికి సమాధానమిస్తూ అటవీశాఖామంత్రి శ్రీ శ్రీ వేద్‌రాం ఆ బాలిక ఆ సమయంలో ఒక తాడుతో పాటే చేతికి ఏది దొరికితే దానితో ఆ తోడేలును బాదిందని, చివరకు దానిపై ఎక్కి రెండు చెవులు మెలి పెట్టిందని, అవిధంగా లక్ష పదేండ్ల తమ్ముడిని ఆ తోడేలు బారి నుంచి కాపాడిందని చెప్పారు. ఈ సంఘటన గత డిసెంబరులో దుర్గ్‌లో జరిగింది.

ఒక క్రైస్తవ మత ప్రచారకుడు మోతిలాల్ కూడా మరో పసికందును తోడేలు బారి నుంచి కాపాడాడు. ఈ ఇరువురికీ చెరి రు. 500 బహుమతులను ముఖ్యమంత్రి చెప్పారు. జాతీయ అవార్డులకు ఇరువురి పేర్లను సిఫార్సు చేస్తామన్నారు.

గుజరాత్‌లో మళ్లీ కాల్పులు: ఒక వ్యక్తి మృతి

అహ్మదాబాద్, మార్చి 18 రాళ్ళు, ద్రావకం విసురుతున్న గుంపుపై కైరాలాల్ నాడియాడ్‌లో పోలీసులు కాల్పులు జరుపగా ఒక వ్యక్తి మరణించాడు. కైరాలా మరో రెండు పట్టణాలలోనూ, అహ్మదాబాద్ నగరంలోనూ ఇంకా చెదురుమదురు సంఘటనలు జరుగుతూనే వున్నాయి.

నాడియాడ్‌లో పోలీసులు కాల్పులు జరిపే ముందు బప్పనాయు ప్రయోగం జరిపారు. కాని జనం చెదరకపోయే సరికి కాల్పులు జరిపారు.

ఇద్దరు సబ్‌ఇన్‌స్పెక్టర్లకు, ఒక కానిస్టేబులుకు ద్రావకం పడి వళ్ళు కాలినట్లు అధికార వర్తమానం తెలిపింది.

గోధుమ సేకరణ ధర రు. 130 కి పెంపు

న్యూఢిల్లీ, మార్చి 18: గోధుమ సేకరణ ధరను ప్రభుత్వం ఈ యేడాది క్వింటాల్ రు. 114 నుంచి రు. 130 కి పెంచింది. ఇది వ్యవసాయోత్పత్తుల ధరల నిర్ణయ సంఘం సిఫార్సు చేసిన దానికంటే రు. 3 అధికం. ఈ సేకరణ ధర పెంపును లోక్‌సభలో వ్యవసాయ మంత్రి శ్రీ దేవ్ బీరేంద్రసింగ్ ప్రకటించారు.

చౌకధర దుకాణాలలో గోధుమ అమ్మకం ధరను ఏప్రిల్ 1 నుంచి రు. 130 నుంచి రు. 145 కు పెంచుతారు. రాలదోయండి మార్కెట్లకు అదే తేదీనుంచి గోధుమ అమ్మకం ధర రు. 155 కు పెరుగుతుంది.

గోధుమలో సహా ఆహార ధాన్యాల స్వేచ్ఛ రవాణా ముందు కూడా కొనసాగుతుందని మంత్రి ప్రకటించారు. అయితే వీలయినంత ఎక్కువ గోధుమ సేకరించేందుకు వీలుగా పర్తకుల మీద ప్రభుత్వం లెవీ విధించబోవు సమర్థారు.

బార్లీ మద్దతు ధర క్వింటాలుకు రు. 105 గా నిర్ణయించినట్లు కూడా మంత్రి ప్రకటించారు. వ్యవసాయోత్పత్తుల ధరల నిర్ణయసంఘం సిఫార్సు చేసిన ధర రు. 85 మాత్రమే.

ముఖ్యమంత్రి హోలీ సందేశం

హైదరాబాద్ మార్చి 19 హోలీ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య సందేశం ఇచ్చారు. శుభాకాంక్షలు తెలియచేశారు.

కళ్లజోడు



"సీమంతం ఎక్కడ చేయాలి తోంది ఇల్లు కట్టడానికి? మా అల్లుడిచేత 'సినిమాసెట్' వేయించాను."

ఆంధ్రలో దుర్భిక్షం: అన్ని విధాలా సహాయానికి కేంద్రం హామీ

న్యూఢిల్లీ, మార్చి 18: ఆంధ్రప్రదేశ్‌లో 14, తమిళనాడులో 11 జిల్లాలు అనావృష్టి కి గురయ్యాయని, ఈ ప్రాంతాలలోని జనాభా 2 కోటి కిపైగా ఉన్నదని రాజ్యసభలో తెల్పబడింది.

శ్రీ ఎన్ సెజియన్ [జనతా] తదితరులు ప్రకటించిన సమాధాన తీర్మానముపై వ్యవసాయశాఖ సహాయమంత్రి శ్రీ ఎల్. కె. స్వామినాథన్ ఒక ప్రకటన చేస్తూ, అనావృష్టి పరిస్థితిని కేంద్రం తీవ్రంగా కనిపెట్టి చూస్తున్నదని, అనావృష్టి గురైన ప్రజల బాధలను తొలగించడానికి సాధ్యమైన సహాయమంతటినీ అందిస్తుందని తెల్పారు.

ఆ ప్రాంతంలో ఆకలి చావులు సంభవించినట్లు కాని, పశువులు మరణించినట్లు కాని, అంటు వ్యాధులు సోకినట్లు కాని సమాచారం రాలేదని ఆయన చెప్పారు.

కేంద్ర బృందం ఆంధ్రప్రదేశ్‌లో అవసరమైన ప్రాంతాలను సందర్శించి మొత్తం ఆ రాష్ట్రానికి రు. 2.20 కోట్ల గ్రాణాలేతర సహాయంతోపాటు రు. 23.33 కోట్లను మంజూరు చేయడం జరిగిందని మంత్రి తెల్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రు. 159.33 కోట్ల సహాయాన్ని అందించవలసిందిగా కేంద్రాన్ని కోరింది.

తమిళనాడులో 7 వేల గ్రామాలకు మంచి నీటి వసతి కల్పించినట్లు ఆయన తెలియజేశారు

తమిళనాడు ప్రభుత్వం పద్నాలుగు జిల్లాలకు కేంద్రం అందిన వెంటనే పరిస్థితిని మదింపు చేయడానికి కేంద్ర బృందం ఆ రాష్ట్రాన్ని సందర్శిస్తుందని మంత్రి చెప్పారు.

ఈ రాష్ట్రాలలో దుర్భిక్షం ఏర్పడిన ప్రాంతాలలోని ప్రజల కష్టాలను తీర్చడానికి సరిగా, నష్ట రూపంలో అత్యధిక సహాయాన్ని అందించడానికి కేంద్రం సరళ చర్యలు తీస్తున్నదని వ్యవసాయ, గ్రామీణ పునర్నిర్మాణ శాఖామంత్రి శ్రీ బీరేంద్రసింగ్ కూడా సభకు తెలియజేశారు.

మరిన్ని పన్ను రాయితీలు: వెంకట్రామన్ వాగ్దానం

న్యూఢిల్లీ, మార్చి 18 ఆర్థిక వ్యవస్థ క్షీణించుగా సాగితే, బడ్జెట్‌లో తాపిన్చిన రాయితీలను బాగా ఉపయోగించుకోవడం జరిగితే తాను పన్ను లకు సంబంధించి మరికొన్ని రాయితీలను ఇస్తానని ఆర్థిక మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ వాగ్దానం చేశారు.

పన్ను రాయితీల నష్టాలన్నీ ఒకే ఏడాదిలో ఇవ్వడం సాధ్యంకాదని, రాయితీల వల్ల ఆదాయంలో వచ్చే నష్టాన్ని తాను మరో విధంగా భర్తీ చేసుకోవడానికి వీలైన పద్ధతిలో వాటిని ఇస్తాంటే ఇవ్వవలసి ఉంటుందని ఆయన వివరించారు.

లోక్‌సభలో ప్రత్యేక బేరర్ బాండ్ల బిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ ఈ వివరాలను తెలియజేశారు.

దేశంలో చెల్లింపబడే అత్యధిక మొండి పన్ను 60 శాతం చొప్పున, అత్యధిక కార్పొరేట్ పన్ను 50 శాతం చొప్పునఉండేట్లు తాను తమ రాయితీల నివ్వడం కొనసాగించనున్నట్లు ఆయన హామీ ఇచ్చారు.

గుప్తధనం ఇంకా పెరిగిపోకుండా నిరోధించడానికి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని శ్రీ జార్జి ఫెర్నాండెజ్ (లోక్‌దల్), శ్రీ సోమనాథ్ చటర్జీ (మార్క్సిస్టు) చేసిన విమర్శలను మంత్రి ఖండించారు.

లోకల్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ, అయోధ్యాంశ కమిటీ తమ నివేదికలో గుప్తధనం పెరుగుదలకు ముఖ్య కారణాలలో ఒకటి పన్నులు ఎక్కువస్థాయిలో ఉండటమేనని పేర్కొన్నారు. తాను సమర్పించిన రెండు బడ్జెట్‌లలో ప్రత్యక్ష పన్నులను తగ్గించాలన్న సూత్రాన్ని తాను ఆధారం చేసుకున్నట్టు శ్రీ వెంకట్రామన్ తెల్పారు.

మంత్రి సమాధానం అనంతరం బేరర్ బాండ్ల బిల్లును సభవారు ఆమోదించారు. చర్చ అనంతరం బిల్లును సభలమోదించింది.



ఏలేరు రిజర్వాయర్ కాంట్రాక్టులపై ఏకసభ్య సంఘం దర్యాప్తు: మంత్రి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 18: ఏలేరు రిజర్వాయర్ పనిని రాష్ట్ర నిర్మాణ సంస్థవారు పెద్ద కంట్రాక్టర్లకు అప్పగించిన సంగతిపై బుధవారం శాసనసభలో ప్రతిపక్ష సభ్యులు నిరసనగా వివర్శించారు. నిర్మాణసంస్థ జరిపిన పనులలో నష్టపడడానికి బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేయాలని ఏలేరు రిజర్వాయర్ పని కుంభకోణం గురించి సభా సంఘంచే విచారణ చేయించాలని ప్రతిపక్ష సభ్యులు పట్టుపట్టారు.

ఉదయం సమావేశం మొదలుదానికి ముందు, మంత్రి శ్రీ సుధాకరరావు ఏలేరు రిజర్వాయర్ కాంట్రాక్టుపై ప్రకటన చేస్తూ, ఈ వ్యవహారంపై విచారణకు భారత పరిపాలనా అకాడమీ అధ్యక్షుడు శ్రీ ఎం. ఎల్. పాయని నియమించబడ్డట్టు తెలిపారు. విచారణకు పర్యాయ 15 రోజులలో విచారణ పూర్తిచేసి సమర్పిస్తారు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు (బి. జె. పి.) లేవనెత్తిన ప్రశ్నపై ఏలేరు రిజర్వాయర్ పనికి సంబంధించి సభ్యులు ప్రశ్నల వర్షం కురిపించారు. భారీనీటిపారుదల శాఖామంత్రి శ్రీ జి. వి. సుధాకరరావు ఈ వ్యవహారం గురించి నిపుణుల సంఘంచే దర్యాప్తు చేయించడానికి మాత్రప్రయోగం అంగీకరించారు. అయితే సంగంరావు (జనతా) కోరారు.

సభ్యులు పట్టుపట్టిన పరిస్థితి సభాసంఘాన్ని నియమించిన విషయంలో సభా సమావేశాలు జరుగుతూండగా నిర్ణయం ప్రకటించమనిచెప్పారు. శ్రీ కొణ ప్రభాకరరావు అనేకమంది సభ్యులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ నిర్మాణ సంస్థ పని చేయడం ఆరు గురించి లోగడ ప్రస్తావించిన సంఘం రుజువు నిపుణులను ప్రభుత్వం అమలు చేయగలదని, శ్రీ ఎం. శ్రీనివాసరావు (ఇ. కాం.) అడిగిన ప్రశ్నకు శ్రీ సుధాకరరావు బదులు చెప్పారు.

పూర్వపు ముఖ్యమంత్రి, ఒక మంత్రి కంటే ఏలేరు రిజర్వాయర్ పని కంట్రాక్టు రద్దుచేయనిది, అట్లా రూపాయలు అంచనా తీసుకున్నారని, ఈ అంశాన్ని సభా సంఘం దర్యాప్తు చేయిస్తే అసలు రుజువు చేయగలదని శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు (లోక్‌దల్) సవాలు చేశారు.

ఈ విషయం ప్రభుత్వ దృష్టికి రావడమే, కంట్రాక్టు విషయంలో ప్రభుత్వ నిర్ణయం అపాలు, అనుమానాలు గురించి సమాచారం అందజేస్తే విచారణ చేయించాలనని మంత్రి హామీ ఇచ్చారు.

అవకతవకలకు బాధ్యులైన వారిని ఉద్యోగాల నుండి సస్పెండు చేయాలని శ్రీ వడ్డే రమేష్ (జనతా) కోరారు.

రాజకీయ చేతలను సస్పెండు చేయడం జరుగుతుందని, అధికారులపై ఆలోచనలు రుజువైతే వారిపై చర్యలు తీసుకోవడం సాధ్యపడుతుందని శ్రీ సుధాకరరావు బదులు చెప్పారు.

నిర్మాణ సంస్థకు అప్పగించిన పనులు ఎంతలు పూర్తయినవి, నిలువబడి పున్నారని, అయిదేండ్లుగా గడిచి విధించిన కంట్రాక్టర్లకు ఎందుకు చెల్లించారని శ్రీ పూల సుబ్బయ్య (జనతా) ప్రశ్నించారు. కంట్రాక్టర్లు సరిగా పనులు చేయనందుకు జరిమానా విధించారా? అని అడిగారు. కొన్ని కుటుంబాలు, కొన్ని కులాల వారికి విధించిన కంట్రాక్టులు చెల్లించినట్లు తెలుస్తున్నదని ఆయన అన్నారు.

శ్రీ వెంకటరావు పాలూరులో ఒక కాల్వలకు మించిన పనులు సూత్రధార కంట్రాక్టర్లకు చెల్లించారని నిర్ణయం వుందని, అయితే నిర్మాణ సంస్థ తరఫున తాగునీటి చెరువులని కొన్ని పనులు ఇవ్వబడుతుంటే అవసరమున్నదని సంగ్రహించేశారని అన్నారు.

సుమారు సంవత్సరం క్రితం ఇచ్చిన ఆలోచనలను రుజువు చేయవచ్చని, సభ్యులు కూడా ఇలా సాక్ష్యాన్ని సేకరించాలని మంత్రి అన్నారు.

రిజర్వాయర్ వద్ద పనిచేసే ఒక ఇంజనీర్ ఇచ్చిన సమాచారం ప్రకారం కంట్రాక్టు పనులు నిర్మించారని, ప్రమాణాలు పాటించడంలేదు అని కూలిపోతే ప్రమాదం వుందని, ఈ సందర్భంగా చేసిన ఫిర్యాదులన్నీ దర్యాప్తు ఎందుకు నిలిపి వేశారని శ్రీ ఎం. సత్యనారాయణ (జనతా) ప్రశ్నించారు.

దర్యాప్తు గురించి గాని, నిలువుదల గురించి గాని తమకు తెలియదని మంత్రి శ్రీ సుధాకరరావు పేర్కొన్నారు.

నిర్మాణ సంస్థ అధికారులు అధికార దుర్వినియోగం చేసినట్లు, కంట్రాక్టర్ల జాబితాలు తప్పు తేలినట్లు సమర్థుతున్నదని, నిర్మాణ సంస్థను ప్రభుత్వం దర్యాప్తు చేయాలనుకు ఏజెంటుగా నియమించబడుతుందని, ఏలేరు ప్రాజెక్టు మొదటి దశ రు. 10 కోట్లు, కోటి రూపాయలు [illegible] అంచనా వేసుకున్నారని, మార్కెట్టు కమిటీ చైర్మన్ నాయకుడు శ్రీ పి. సుందరయ్య ఆరోపించారు. దర్యాప్తు రైతు అధికారులను సస్పెండు చేసి ఈ వ్యవహారం దర్యాప్తునకు సభా సంఘాన్ని నియమించాలని శ్రీ సుందరయ్య కోరారు.

(శీ వ పేజీ చూడుడు)

జ్యోతిష్యము

అదృష్టజీవితమున్నదా? 12 నెలల్లో వృత్తి వ్యాపారం,ఉద్యోగం,స్త్రీ సుఖం వగైరాలు వ్రాసి 4.25కుచి.పంపుతాను.వుమ్మంపేరు,వయసు వ్రాసేస్థలం,పిలేరు వ్రాయండి.యం.షరీఫ్ జ్యోతిషి, పత్తూరు పేట, గుంటూరు—1

అమ్మకం

1. మచిలీపట్నం, బుట్టాయిపేటలోని డోర్ నెం. 26/291 ఢాబా పెంకుటిల్లు, భారీ విశేషస్థలం,మంచిపిట్టస్థలం, ఎంక్లోసిపిటీ పిట్టగోడలతో వ.గ. 281.1 విస్తీర్ణమున్నూ.2.మచిలీపట్టణం,వింతగుంట పాలెంలోని మ్యునిసిపల్ అసెస్‌మెంటు 63, 63ఎ. దాఖా 396—55 తతులరువుమీద గల స్థలము వగైరాలున్నూ 3. ఇందరు తాలూకా మల్లవోలు గ్రామంలోని సర్వేయ1.97ఫిట్టు పరిసరభూమిన్నీ. 4.మచిలీపట్టణం,నర్సిపేటలోని మునిసిపల్ డోర్ నెం. 28/35, 36 నెంబర్లు దాఖాల ఉత్తరపు వగము మేడ ఇల్లు భారీస్థలంతో వాచేవిక్రయింపబడునగా వకొనదలచినవారు వాతో మాట్లాడి షరతులు నిర్ణయించుకొన్నవిదు క్రయధనం వాపోరులో యున్న మచిలీపట్టణంబజారుస్టేటుబ్యాంకులో నా ఎస్.బి.ఎకౌంటు ఏ.100లోడిపాజిట్‌చేసి, కొన్న వారిపరువులో రిజిస్ట్రేషన్ చేయించు కొనవలెను. కాన సింహమూర్తి,26/291, బుజ్జాయిపేట, మచిలీపట్టణం—521001.

మెషినరి

1001 వర్క్‌షాపు, ప్రింటింగ్ ప్రెస్‌లకు, రంపపు మిల్లులు, యంత్రములకు వెంటనే అమర్చుటకు వాణ్యతకు పూర్తి పూచీ గలదు. తక్కువధరలువచ్చినామనోవివరంతెలుపండి

Modi Machines
70, Armenian Street,
Madras-600001. Phone: 24711

ఆంధ్రప్రదేశ్ పశుభర్తృత్వము

ఎక్సిక్యూటివ్ ఇంజనీర్‌వారి కార్యాలయం, ఐ అండ్ పి. డి. ఇ. బి. డివిజన్, మెహబూబ్‌నగర్.

టెండరు నోటీసు నం. DB/140. తేది 9—3—81 నకు

గడువు పొడిగింపు

విషయం:— కల్వకుర్తి తాలూకా, బొల్కంపల్లి గ్రామం, బొల్కంపల్లివాగుకు కొత్త వెరువు నిర్మాణం.

రిపన్సు:— (1) ఈ ఆఫీసు యొక్క టెండరు నోటీసు నం. 47/80—81 తేది: 20—1—81.

(2) బహిరాఫీసు టెండరు నం. 2120 తేది: 24—2—81.

పైనచెప్పిన బహిరాఫీసుకు టెండరు నోటీసు నం. [1] మరియు దరిమిలా బహిరాఫీసు నం. 2 నందు దిగువనుకు తిరిగి బహిరాఫీసుగా పొడిగించడమైనది.

పెడ్యూళ్లు జారీ చేయబడు తేదీ:— 24—3—81 నుండి 27—3—81

టెండర్లు దాఖలు చేయు తేదీ:— 1—4—1981.

ఇతర వివరము నిబంధనలన్నీ యథాతథంగా వుండును.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ & పి డి, ఇరిగేషన్ బ్రాంచి, మెహబూబ్‌నగర్.

DIPR No. 432/C2/Advt.11/81

పెదవీడు, మేళ్ళచెరువు ఆశ్రమ పాఠశాలలు

నల్లగొండ, మార్చి 18:

కోదాడ తాలూకా పెదవీడు, మేళ్ళచెరువు గ్రామాలలో ఆశ్రమ పాఠశాలలను ప్రారంభించనున్నట్లు రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి శ్రీ రవీంద్రనాయక్ ప్రకటించారు.

పెదవీడు గ్రామంలో 73 ఇళ్లతో నిర్మించిన ఒక పాఠశాల భవనానికి అయిన ప్రారంభోత్సవం చేశారు.

ఈ గ్రామాలలో విద్యార్థులకు వసతిగృహాలు కూడా ఏర్పాటు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

సూర్యాపేట గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని వాగ్దానం చేస్తూ, ఈ గ్రామానికి మట్టపల్లి నుండి కాలువలు త్వరంగా సాగర్‌నీరు అరఱకిస్తానని, చేసులూరి ప్రాజెక్టు నుండినీరు అందించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన చెప్పారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ జి. ఎస్. రెడ్డి ఈ కాలనీకి విద్యుత్ సరఫరాను ప్రారంభిస్తూ స్విచ్ ఆన్ చేశారు.

శ్రీ నాయక్ ఈనెల 5వ మహాశివరాత్రి సందర్భంగా మేళ్ళచెరువులోని స్వయంభు శంభులింగేశ్వర్ దేవాలయాన్ని సందర్శించారు.

అక్కడ ఆయనకు దేవాలయ పునరుద్ధరణ సంఘం అధ్యక్షులు శ్రీ శంభి రెడ్డి స్వాగతం చెప్పారు.

కోదాడ తాలూకా దూదియాపండా గ్రామంలో అయిన 20 వేల రూపాయల ఖర్చుతో నిర్మించిన ఒక పాఠశాల భవనానికి ప్రారంభోత్సవం చేశారు.

గిరిజనుల సమగ్రాభివృద్ధికై రాష్ట్రవ్యాప్తంగా ఒక సర్వే నిర్వహించనున్నట్లు శ్రీ రవీంద్రనాయక్ విలేకరులకు తెలిపారు.

రాష్ట్రంలో ఈ ఏడాది 25 గిరిజన విద్యార్థి వసతి గృహాలు ఏర్పాటు చేస్తున్నట్లు నల్గొండ జిల్లా తుంగతుర్తిలో కూడా ఒక వసతి గృహం ఏర్పాటు ఏయనున్నట్లు ఆయన తెలిపారు. (హి.స.)

నల్గొండ జిల్లా

సక్రేకల్‌లో పోలీసు క్వార్టర్స్‌కు ప్రారంభోత్సవం

నల్గొండ, మార్చి 18

ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మనరాష్ట్రంలో నేరాల సంఖ్య చాలా తక్కువని పోలీసు డైరక్టర్ జనరల్ శ్రీ ఎం. వి. నారాయణరావు అన్నారు.

ఇక్కడకు 28 కి. మీ. దూరంలోని సక్రేకల్‌లోరు. 3.75 లక్షల వ్యయంతో నిర్మించిన పోలీసు గృహసముదాయానికి ప్రారంభోత్సవం చేస్తూ ఆయన పై విధంగా అన్నారు. పోలీసులు అప్రమత్తతో వున్నట్లయితే నేరాలు జరుగకుండా నిరోధించ వచ్చునన్నారు.

రాష్ట్రంలో రూ. 12.5 కోట్లవ్యయంతో 1983 నాటికి పోలీసులకు 11 వేల ఇళ్లు నిర్మించబడుతాయని ఆయన తెలిపారు.

పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్, రాష్ట్ర పోలీసుగృహనిర్మాణసంస్థ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ కె. జి. విరాడె సభకు అధ్యక్షత వహించారు. తొలుత నల్గొండ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కె. ఎస్. వ్యాస్ స్వాగతం చెప్పారు. కార్యనిర్వాహకుడు ఎన్. రాఘవరెడ్డి సమర్పించారు. డి. ఎస్. పి. శ్రీ కె. ఎల్. మోహన్ వందన సమర్పణ చేశారు.

స్వపరిపాలనా దినం

దేవరకొండ, మార్చి 18:

దేవరకొండ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల స్వపరిపాలనా దినోత్సవం ప్రధానోపాధ్యాయిని శ్రీమతి వి. పుల్లమ్మ గారు, డిప్యూటి ఇన్‌స్పెక్టరు జనరల్ ఐ. పి. ఎస్ న్యాయనిర్ణేత శ్రీ కశెట్టి మల్లేశ్వరయ్య గారికి (డిప్యూటి తహశీలుదారు) బహుమతి ప్రదానము చేస్తున్న దృశ్యం.

నల్గొండ రైల్వే ఉద్యోగుల సంఘం

ఖమ్మంనగరి, మార్చి 18:

నల్గొండ రైల్వేస్టేషన్ ఆవరణలో దక్షిణమ మధ్యరైల్వే నల్గొండబ్రాంచికార్యాలయానికి ప్రధానకార్యదర్శి శ్రీ ఎం. రాఘవయ్య ప్రారంభోత్సవం చేశారు. డివిజనల్ సెక్రటరీ శ్రీపి. శేషాద్రిరావు సభకు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ కె. సుబ్రమణ్యం వందన సమర్పణ చేశారు. శ్రీయుతులు నరసింహం, రత్నయ్య, మహమ్మద్ అంబాసు ప్రసంగించారు.

గ్రామీణాభివృద్ధిపై సదస్సు

భువనగిరిలోని ఎన్. ఎల్. ఎన్. ఎన్. కాలేజీకి గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల ఉపాధి అనే అంశంపై సదస్సు జరిగింది. ఆర్. డి. వో. శ్రీ ఎం. బి. రామస్వామి ఈ సదస్సును ప్రారంభించారు. ప్రొఫెసరు శ్రీ యాదవరెడ్డి, శ్రీ ఉపాధ్యాయ, శ్రీ ఎం. ప్రకాశరావు ప్రసంగించారు. తొలుత కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. శ్రీనివాస్ ఆచార్య స్వాగతం పలికారు.

బాలానంద సంఘం పోటీలు

హైదరాబాదు, మార్చి 18:

విజయనగర్ కాలనీలోని విజయబాలానంద సంఘం(ఇంటి నెం.10—3—291/1/ఎ/2) 16 ఏళ్ల లోపు వయసు గల పిల్లల చిత్రకళలు, గేయాలు, జోక్సు, చిత్రలహరులలో పోటీలు నడుపుతారు. పాల్గొనే ఉత్సాహం ఉన్నవారు ఈ నెలాఖరులోగా దరఖాస్తులు పంపవచ్చు.

ఉద్యోగము

ఉద్యోగము పొందండి. 3 నెలల శిక్షణ తరువాత ఆంధ్రప్రదేశ్‌లోని పుష్కల పట్టణములలో మేము ఉద్యోగము ఇప్పిస్తాము. ప్రస్పెక్టసుకు రు. 3 లు పంపండి.

Jupiter Plastics,
Madras-600093.

కేంద్ర సహాయ వినియోగంలో ఆంధ్రప్రదేశ్ వైఫల్యం

న్యూఢిల్లీ, మార్చి 18:

కేంద్ర సహాయాన్ని పూర్తిగా వినియోగించని రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ కూడా చేరింది. రూ. 189 లక్షల సహాయం వినియోగం కాకుండా మిగిలి పోయింది. ఇది ఇంకా తక్కువ మొత్తమే అనుకోవాలి. రాజస్థాన్ రూ. 458.48 లక్షలు, కర్నాటక రూ. 300 లక్షలు ఖర్చు పెట్టలేదు. ఈ విధంగా ఏయే రాష్ట్రాలు ఎంతమొత్తాన్ని వినియోగించకుండా ఉన్నాయో ఈ కింది పట్టిక వల్ల తెలుస్తుంది. పశ్చిమబెంగాలు రూ. 161 లక్షలు, గుజరాత్—రు. 94 లక్షలు, బీహార్ రూ. 60 లక్షలు, హర్యానా 62 లక్షలు, అస్సాం 69 లక్షలు, హిమాచల ప్రదేశ్ రూ. 8 లక్షలు, జమ్మూ—కాశ్మీర్ రు. 73 లక్షలు, మధ్యప్రదేశ్ రు. 35 లక్షలు, మహారాష్ట్ర రూ. 2 లక్షలు మణిపూర్ రూ. 40 లక్షలు, నాగాలాండు రూ. 55 లక్షలు, ఒరిస్సా రూ. 29 లక్షలు, పంజాబు రూ. 41.47 లక్షలు, త్రిపుర రూ. 10 లక్షలు.

తమిళనాడు, కేరళ, ఉత్తర ప్రదేశ్, మేఘాలయ, సిక్కిం రాష్ట్రాలు కేంద్ర సహాయాన్ని పూర్తిగావినియోగించుకున్నాయి.

జి. లక్ష్మీనారాయణ మృతి

నిడుబ్రోలు, మార్చి 18:

ప్రముఖ స్వాతంత్ర్యయోధుడు, ఆచార్య యన్. జి. రంగా తమ్ముడైన శ్రీ జి. లక్ష్మీనారాయణ, గుంటూరులోని ఒక ప్రైవేటు నర్సింగ్ హోమ్‌లో 12వ తేదీ రాత్రిమరణించారు.

శ్రీలక్ష్మీనారాయణవయసు 75సంవత్సరాలు. ఆయన గత నాలుగు మాసాలుగా రక్తపు పోటుతోబాధపడ్డారు. ఆయనకు భార్య, అందుగురు కుమార్తెలు ఉన్నారు.

శ్రీలక్ష్మీనారాయణ రాష్ట్రజపుతిరక్షణ మంత్రి శ్రీ జి. వాణేశ్వరరావుకి వేనమామ అవుతారు. శ్రీ నారాయణ భౌతిక కార్యాన్ని దహన క్రియలకై నిడుబ్రోలు తీసుకు వచ్చారు. ఆయన అంత్యక్రియలకి మంత్రి శ్రీ జి. వాణేశ్వరరావు, అనేక మంది ప్రముఖులు హాజరయ్యారు.

శ్రీ లక్ష్మీనారాయణ గితంలో అనేకపార్శ్వ సంఘాలకు పారధ్యం వహించారు. [హి. స.

22 వరకు జవహర్ బాలభవన్ మూసివేత

హైదరాబాదు, మార్చి 18:

పబ్లిక్‌గార్డెన్‌లోని జవహర్ బాలభవన్‌లో మరమ్మతు మూలంగా 22 వరకు మూసివేసి ఉంటుందని బాలభవన్ డైరక్టరు తెలియజేశారు. కాని గ్రంథాలయం, ఈతకొలను సభ్యులకు తెరచి ఉంటాయని ఆయన ప్రకటించారు.

ఊరకుక్కలు, వేటగాళ్ల వల్ల నశించి పోతున్న నల్లజింక

న్యూఢిల్లీ, మార్చి 17 : రాజస్థాన్ ఎడారిలో ఊరకుక్కలు, అడవిపిల్లులు, నక్కలు అనేకమయిన నల్ల జింకలను తినివేస్తున్నాయని వన్యజీవ నిపుణుడు శ్రీ ఇంద్రకుమార్ శర్మ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అసాధారణమైన ఈ నల్లజింకజాతిని వేటగాళ్లకుతోడు ఈ జంతువులు కూడా నశింపు చేసివేస్తున్నాయని ఆయన అన్నారు. ఇప్పటికే ఈ విశిష్ట జాతిరుడిపోట్టుకు పోతోంది అని ఆయన వెల్లడించారు. శ్రీ శర్మ అంతర్జాతీయ ప్రకృతి పరిరక్షణా సంఘానికి సలహాదారు.

జోధపూర్ జిల్లాలో ఆయన జరిపిన సర్వేక్షణలో పూరకుక్కలు 40 శాతం నల్ల జింకపిల్లలను తినివేస్తున్నాయని గమనించారు. వారం రోజులలోపు వయసుకందు లను అవి చంపుతున్నాయి. నక్కలు అడవిపిల్లులు మాత్రం అప్పుడప్పుడు చంపుతున్నాయి.

మైదానప్రదేశాల్లో లోగడ నల్లజింకలు గుంపులు గుంపులుగా పెద్ద సంఖ్యలో కనిపించేవి. ఇప్పుడవి బిష్ణోయి ప్రజానీకం ఉండే కొద్ది ప్రదేశాలలో తలదాచుకుంటున్నాయి. ఆ ప్రజలు నల్లజింకలను దేవి తంగా భావించి వేటగాళ్ల నుండికాపాడుతుంటారు.

అయితే వేటగాళ్లు గొర్రెల కాపర్లకు లంచాలిచ్చి నల్లజింకలను బిష్ణోయి ప్రదేశాల నుండి బయటికి తరిమించి చంపుతున్నారని శ్రీ శర్మ గమనించారు.

ధనికులైన వేటగాళ్లు అర్ధరాత్రివేళ జీపులు, వెదురుదీపంతో బైష్ణోయి ప్రదేశాల్లో వేటాడుతున్నట్లు కూడా శ్రీ శర్మ చెప్పారు.

ఈ నల్లజింకజాతిని రక్షించుకోవడానికి పూరకుక్కలను, అడవి పిల్లులను అదుపు చేయాలని శ్రీ శర్మ అన్నారు.

ఇక వేటగాళ్లవారి నుండి ఆ జాతి రక్షించేందుకుగాను బైష్ణోయి ప్రదేశాలను నల్లజింక రిజర్వుప్రదేశాలుగా ప్రకటించాలని, ఈ ప్రజలకు నల్లజింకపై ప్రగాఢమైన భక్తి ప్రపత్తులున్నాయని ఆయన అన్నారు.

హిందూ మహాసముద్రానికి అణ్వస్త్ర ప్రమాదం

హాస్కో, మార్చి 18:

డీగోగార్షియాలోని అమెరికా సైనిక స్థావరానికి అమెరికా అణ్వస్త్రాలను రహస్యంగా తరలించి నిలువచేయడన్న వార్త మధ్యప్రాచ్యం విషయంలో అమెరికా మూతి అధ్యక్షుడు 51వ వెనోరాండంలో ప్రకటించిన అణు వ్యూహాన్ని అమలు జరపడానికి అమెరికా నూతన ప్రభుత్వం నిర్ణయించి దడడానికి రుజువు అని ప్రావ్దా పత్రిక విమర్శించింది.

హిందూమహాసముద్రంలో అణ్వస్త్రాల వినియోగానికి సంబంధించిన పథకాలకూ గువాం రీనిస్థాన్ శాశ్వతంగా పేర్కొన బి—52 బాంబర్లు డార్విన్ స్థావరంలో దిగడానికి ఆస్ట్రేలియా ప్రభుత్వం యిచ్చిన అనుమతికీ ప్రత్యక్షంగా సంబంధం వుంది. వోమన్, సోమాలియాలోని సైనిక కట్టడాలను పటిష్టం చేసి, సినాయ్ ద్వీప కల్పంలోని బాబ్, ఇల్లియోన్ విమాన స్థావరాలను తన అదీనంలోకి తెచ్చుకోవాలన్న అమెరికా సైనికశాఖ సంకల్పం ఈ పథకాలను అమలుపరచడానికి ఉద్దేశించినదే.

ఈ ప్రాంత రాజ్యాలకు అణ్వస్త్ర ప్రమాదం విర్వివాదాంశమైన దృష్ట్యా నేడు ప్రపంచంలోని ఇతర ప్రాంతాలతో పాటు హిందటు మహాసముద్రాన్ని అణ్వస్త్ర రహిత మండలంగా మార్చాలని సోవియట్ కూటమి నిర్ణయించి పార్టీ 26వ మహాసభలో లియోనిడ్ బ్రెజ్నేవ్ చేసిన ప్రతిపాదనలు తక్షణ ప్రాముఖ్యత గలవని ప్రావ్దా నొక్కి చెప్పింది.

హిమాచల్ ప్రదేశ్ కిసాన్ నాయకుని మృతి

హైదరాబాద్, మార్చి 18:

హిమాచల్‌ప్రదేశ్ కిసాన్‌సభ అధ్యక్షులు శ్రీ పరశురాం ఇక్కడ జరిగే అఖిలభారత కిసాన్ సభ 6వ మహాసభలో పాల్గొనడానికి వచ్చి 16వ తేదీ గుండెపోటు వల్ల అకస్మాత్తుగా మరణించారు. శ్రీ పరశురాం కమ్యూనిస్టు పార్టీ జాతీయ కమిటీలలో సభ్యులు. ఈయన భార్య శ్రీమతి సరళా శర్మ హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెస్ [ఐ] అధ్యక్షురాలు.

తమిళనాడు నీటి సరఫరా మరియు డ్రైనేజిబోర్డు

తమిళనాడులోని సాలా జిల్లాలో దుర్భిక్ష నివారక పనులను నిర్వహించుచున్నది. ప్రతి జిల్లాలోను వందలకొలది గొట్టపు బావులను త్రవ్వవలసియున్నది. తాగునీటి పంపుల కొరకు లోతైన గొట్టపు బావులను త్రవ్వుటయందు ఆసక్తిగల వారు వెంటనే ఈ క్రింది వారిని సంప్రదించండి.

చీఫ్ ఇంజనీరు (జి&సి),
తమిళనాడు నీటి సరఫరా మరియు డ్రైనేజి బోర్డు,
807, అన్నాసాలై, మద్రాసు—600002,

DIPR 10023/80—11

తిరుమల-తిరుపతి దేవస్థానము తిరుపతి

టెండరు నోటీసు

ఆర్.ఓ.సి. నం. Advt. 1/పి.ఇ./81, తేదీ 9-3-1981.

1. క్రిందతెలియ జేయబడిన పనులకు లంపసం కాంట్రాక్టుపద్ధతిమీద సీలువేయబడిన టెండర్లు ప్రసిద్ధపరచ బడుచుండి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, తిరుమలతిరుపతిదేవస్థానములు తిరుపతివారి మండి అప్పగించబడుచున్నవి. ఒక్కొక్క పనికి సంబంధించిన టెండర్ల సీల్డుకవర్లలోకాంట్రాక్టు నెం. 6లో తెలిపిన ఆయా ఆఫీసర్లకు 2—4—81వ తేదీన మ 3 గంటల(బ.ఎస్.టి.) లోపుఅందవలెను. అవి అదే రోజున మ 3—30 గంటలకు తెరువబడును.

2. టెండరు డాక్యుమెంట్లు పన్లైయేటులకు కావలసిన దరకాస్తుఫారములను ఆయా ఆఫీసర్లమండి డాక్యుమెంట్సు ఖరీదును చెల్లించిన డిమాండ్‌డ్రాఫ్టుద్వారా 19—3—81నాటి లేక అంతకుముందు పొందవచ్చును. గడువుతీసిన తర్వాత వచ్చు దరకాస్తులు మరియు సరియైన వివరములులేని అట్టివాటిని తిరస్కరించుదురు (అంగీకరించరు)

3. టెండరు డాక్యుమెంట్లను ఆయాఆఫీసర్ల నుండి 25—3—81 నుండి 30—3—81 వరకు (రెండు రోజులు కలుపుకుని) ఆఫీసు పనివేళలందు పొందవచ్చును. డాక్యుమెంట్సు ఖరీదును ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వారిపేరన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తిరుపతిలో చెల్లించబడునట్లు క్రాస్‌డ్ డిమాండ్‌డ్రాఫ్టును పంపవలెను.

4. టెండరు డాక్యుమెంట్లు మార్చుకొనుటకు వీలులేదు. ఎట్టి పరిస్థితుల్లోను టెండరు పెడ్యూల్సు యొక్క ఖరీదు రద్దుపరచబడదు. టెండరు డాక్యుమెంట్సును పోస్టుద్వారా పంపబడవు. టెండరు డాక్యుమెంట్లు స్వీకరించుటకు టెండరరు తమ పాంత పర్యాట్లను చేసుకొనవలెను.

5. ఎవరైతే టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, తిరుపతివారివద్ద రు 50,000 మొత్తము డిపాజిట్‌చేసి మరియు అవసరమైన బాండును ఎగ్జిక్యూట్ చేసినట్లు గారు నూరించబడిన ఎర్నెస్టుమనీ డిపాజిట్‌లో 2/3 వంతు కన్సెషన్ రేటునకు అర్హులు.

6. అనుకోని కారణమువలన టెండర్లు చేరుతేదీ ఆఫీసు మూసివేసే ఉన్నయెడల మరుతేదీ సాయంత్రం గం. 3ం వరకు స్వీకరించబడును.

7. ఏ టెండరుమంగాని లేక అన్ని టెండర్లను తిరస్కరించుటకు ఏ కారణము తెలుపకుండా ఎప్పుడైన ఏ టెండర్లను తీసుకొనుటను ఆపివేయుటకుగాని ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారు హక్కుకల్గి ఉన్నారు.

వ. నెం.	పనిపేరు	క్వాంటిటీ	ఇ.ఎం.డి. టెండరుతో నిర్ణయించిన విలువలో 2½%డి.డి.	ఎ.ఎస్.డి. ఎగ్రిమెంటు అయ్యేటప్పుడు కాంట్రాక్టు విలువలో 2½% చొప్పున డి.డిలేకబ్యాంకు గ్యారంటీ	టెండరు అప్లికేషను మరియు టెండర్లు సబ్మిట్ చేయవలసిన ఆఫీసరు	టెండరు పెడ్యూలు ఖరీదు	కాంట్రాక్టు కాలము	టెండరు [illegible] కలిగిన కాంట్రాక్టర్లు అరగతి
1.(ఎ)	పాపవినాశనము డ్యాము ఇన్‌టేక్ బావి నిర్మాణం కోసం ఫీడ్‌వెల్ టర్బైన్ పంపులు సెకండుకు 80 లీటర్ల శక్తి గల 43 ఎం మండి 7.5 ఎం.ల విస్తీర్ణముగల నల్ మెర్రిబుల్ పంపుసెట్లు అవసర మైన సి.ఐ. స్క్లూస్ వాల్వులు రెట్లకు వాల్వులు ఎల్.టి.స్విచ్‌బోర్డు స్టార్టర్ క్యాస్ట్ బరన్ బి క్లాస్ డబుల్ ఫ్లాంజ్‌పైపులు మరియు స్పెషల్స్ వగైరా వాటి సరఫరా రవాణా పనిచేయించుటకు	2 నెంబర్లు	రూ. 14,000	రూ. 14,000	చీఫ్ ఇంజినీర్, టి.టి.డి. తిరుపతి	రు. 105	6 నెలలు	ప్రసిద్ధి చెందిన వంద్యలు
(బి)	పాపవినాశనము నీటి సరఫరా స్కీము కోసము 96ఎం.ల పూర్తి పైభాగము కలిగి సెకండుకు 40 లీటర్లు పంపిగ్ శక్తిగల మల్టీ స్టేజ్ హారిజంటల్ స్ప్లిట్ కేసింగ్ పంపు సెట్లు పైన బిటమ్‌1లో తెలిపిన వాటి సంబంధమైన విభాగములు అన్నిటిలో రెండవ మరియు స్టేంజి పంప్‌హౌస్‌ల సరఫరా నిర్మాణము రవాణా (ఒక్కొక్క స్టేజిలో ఉన్న 3 పంపులలో రెండు ఒకే సమయంలోను నూడవది అవసరమైనపుడు పని చేయును)	6 నెంబర్లు						

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము — రహదార్లు, భవనముల శాఖ

హెడ్ క్వార్టర్సు సర్కిల్, హైదరాబాదు, ఆం. ప్ర.

చిట్ టెండరు నోటీసు నెం. JE/3/56/81 తేది 3-3-81

పారిం టెండింగ్ ఇంజనీరు (ఆర్ అండ్ బి) హెడ్‌క్వార్టర్స్ సర్కిల్, హైదరాబాద్ వారిచే ఎల్. ఎస్. కాంట్రాక్టు పద్ధతిపై పనిగువు తెప్పున పనికి చీఫ్ ఇంజనీర్ (ర. భ.) ఎరిగేషన్ నీటి సరఫరాల శాఖలో రిజిస్ట్రరయి వున్న 2 వ తరగతి సివిల్ కాంట్రాక్టర్లు ఎరిగేషన్ ప్రముఖ కంపెనీల నుండి సీల్డు టెండర్లు 16—4—81 ఎ. 3—00 గంటలకు ఈ కార్యాలయంలో తీసుకొని అదేరోజు సా. 3—30 గంటలకు తెరువబడును.

వరుస సంఖ్య	పని పేరు	ధరావత్తు టెండరు పెడ్యూల్ వెంట 1½%	ధరావత్తు ఎ. బి. సమయంలో 1%	ఇ. ఇ. (ర.భ.)	టెండర్ పెడ్యూల్ ఖరీదు	కాంట్రాక్టు గడువు
1	2	3	4	5	6	7
1.	మొగల్‌పురలో హైదరాబాదు బాలుర ఉన్నత పాఠశాల భవనము నిర్మించుట ఆస్థాన వైద్యశాల దగ్గర	రు. 10,980	రు. 7,320	దక్షిణ భవన ముల విభాగం	రు. 62	9 నెలలు
2.	చాదరఘాట్ నెం. 2 చిరగల్లి బాలుర ఉన్నత పాఠశాల భవనము నిర్మించుట.	10,980	7,320	డిటో	62	9 నెలలు
3.	జమిస్తాన్‌పూం ప్రాథమిక ఉన్నత పాఠశాల భవనము నిర్మించుట.	10,980	7,320	డిటో	62	9 నెలలు
4.	పాషాకొండగా దగర బాలుర ఉన్నత పాఠశాల భవనము మొగల్‌పుర ఆటస్థలము దగ్గర నిర్మించుట.	10,980	7,320	డిటో	62	9 నెలలు

టెండరు డాక్యుమెంట్ల సరఫరాకు దరఖాస్తులు సూపరింటెండింగ్ ఇంజనీరు (ర అండ్ భ) హెడ్ క్వార్టర్స్ సర్కిల్, హైదరాబాద్ ఆం. ప్ర. వారికి టెండరు పెడ్యూల్ ఖరీదు చెల్లించిన చలానాతో జతపర్చి ఈ నెల 25వ తేదీ సా. 5.00 గంటలవరకు పంపవలయును. టెండరు పెడ్యూల్సు 6—4—81 నుండి 9—4—81 వరకు సూపరింటెండింగ్ ఇంజనీరు (ర. భ.) కార్యాలయము హెడ్ క్వార్టర్స్ సర్కిల్ హైదరాబాదు నుండి పంపబడును. ఏ కారణం చూపక ఏ టెండరునైన లేదా అన్ని టెండర్లను నిరాకరించుటకు సూపరింటెండింగ్ ఇంజనీరువారు హక్కు కలిగియున్నారు. టెండరు పెడ్యూల్స్ పోస్టుద్వారా పంపబడవు. ఎట్టి పరిస్థితులలోనైన టెండరు పెడ్యూల్ ఖరీదు వాపసు యివ్వబడదు.

(సం) పి. రాఘవన్,
సూపరింటెండింగ్ ఇంజనీరు (ర. భ.),
హెడ్ క్వార్టర్స్ సర్కిల్, హైదరాబాదు.

సిందాల్సుమెంటు నెం. J 63/212561/Edn/81 తేది: 3—3—1981

DIPR No. 435/C2/Advt/81

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29. Editor: S. Radha Krishna. Phones: 36992. 35867

రాజకీయాల్లో నైతిక విలువలకు ప్రాధాన్యతే బి. జె. పి. లక్ష్యం: భక్త్

నంద్యాల, మార్చి 18

కేంద్రప్రభుత్వ మాజీమంత్రి, భారతీయ జనతాపార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ సికందర్ భక్త్ 14వ తేది ఇక్కడ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ, దేశంలో రాజకీయ పరిస్థితి పూర్తిగా మారవలసి ఉందని తమ పార్టీ అధికారములోకి రావడమే ముఖ్యోద్దేశ్యం గాదని, రాజకీయాలలో నైతిక విలువలకు ప్రాధాన్యత యిస్తామని అన్నారు. ఈ విషయాన్నే కార్యకర్తలు ముఖ్యంగా గమనించాలని కోరారు.

పార్టీ స్థానిక సంస్థల సంప్రదింపు కమిటీ జరిగిన, ప్రజలలో మంచి లభించినాన్ని సంపాదించిందని, ఏప్రిల్ 5వ తేదీ నుండి 19వ తేదీ వరకు పార్టీ నిర్మాణ పక్షోత్సవం జరుగుతుందని, ఈ కాలంలో పార్టీ కార్యకర్తలు ప్రజలతో సంబంధం పెంచుకొని కనీసం ఒకటి చొప్పున సభ్యులనైనా చేర్చాలన్నారు.

రోజు రోజుకు పెరిగి ధరలను గురించి మాట్లాడుతూ శ్రీ భక్త్ చక్కెర, నూనె బియ్యం, గోధుమ వగైరా ధరలు మరి మరి పెరుగుతూ పోతుంటే ధరలు తగ్గించడం కాకుండా ఇంకా పన్నులు వేయడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పుడు ఉన్న ధరలను ప్రజలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతామని, వారు స్పందించకపోతే మే నెల 23 తేదీన ఢిల్లీలో కార్యకర్తలందరిని ప్రదర్శిస్తామని చెప్పారు.

సోషలిస్టులు నిర్వహించిన లంచాలకు నుండి తమదేశం ఆయనకు ఎంతో వచ్చారు. వారి వెంట రాష్ట్ర పార్టీ అధ్యక్షులు శ్రీ పి. వి. సుబ్బారావు, శ్రీ డి. సూర్యప్రకాశరెడ్డి, బిల్లపాటి అధ్యక్షులు శ్రీ వేణ్ణ, కడప బిల్లా పార్టీ నాయకులు శ్రీ సి. పి. ఎమ్. సూర్యప్రకాశ్. శ్రీ భక్త్ కోట పోలీసులు పద్మశ్రీ రాగాన సత్యనారాయణ పార్టీ అధ్యక్షులు శ్రీ లంగాపల్లి గోవిందయ్య, ప్రధానకార్యదర్శి శ్రీ వేదం నరేంద్రబాబు, సంయుక్త కార్యదర్శి శ్రీ సుందరం, ముప్పాళ్ళ సత్యశ్రీ కోట గురుమూర్తి, పర్వి నారాయణ, వి. లక్ష్మీ నారాయణ కుమారు నారాయణ, మొదలగు పార్టీ ప్రముఖులు గొప్పగా మాట్లాడారు. పూర్ సభలకు హాజరయ్యారు.

క్రమశిక్షణతో విద్యాభ్యాసం అవసరం

కర్నూలు, మార్చి 18:

"విద్యార్థులు భావి పౌరులు, పౌరులే తమ నిర్ణయాలుగా కావాలంటే క్రమశిక్షణతో విద్య నభ్యసించాలి కాని ఇతర రాజకీయ నాయకుల ఎత్తుడిస్తే తమ విద్యను వాసం చేసుకుని వివిధ యూనియన్లలో చేరకూడదని, జిల్లాపోలీసు అధికారి శ్రీ స్వరన్ జీత్ సేన్ కోట్ల మెమోరియల్ జూనియర్ కళాశాల వార్షికోత్సవంలో పాల్గొని ప్రసంగించారు.

శ్రీ స్వరన్ జీత్ సేన్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, నేడు ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ నాయకుల కొరత లేదు కాబట్టి విద్యార్థులు తమ బుద్ధిని, ప్రజ్ఞను, విద్యలోను, క్రీడా రంగాలలోను చూపిస్తే రాష్ట్ర, దేశాభివృద్ధికి సమాజ సేవకై తోడ్పడాలని కోరారు.

ఈ సమావేశానికి ప్రిన్సిపాల్ శ్రీమతి ఎం. కృష్ణమ్మ అధ్యక్షత వహిస్తూ వార్షిక నివేదిక సమర్పించారు. ప్రారంభంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీ బి. జేమ్ప్రసాదు రాజ స్వాగతం తెల్పారు. తరువాత కళాశాల యూనియన్ ప్రెసిడెంటు శ్రీ డి. ఉదయ భాస్కర్, సాంస్కృతిక సంఘ కార్యదర్శి శ్రీ టి. సూర్య మద్దిలేటి తమ నివేదికలను సమర్పించారు

పోటీలలో గెలుపొందిన వారికి జిల్లా పరిషత్ అధికారి శ్రీమతి ఆనిరా సేన్ బహుమతి ప్రదానం చేశారు కళాశాల యూనియన్ కార్యదర్శి శ్రీ వి. బాబు భాస్కర్ వందన సమర్పణ చేశారు

అంతకుముందు విద్యాలయ క్రీడాస్థాంటెంటు శ్రీ సుబ్బరావు స్వాగతం తెల్పారు.

శ్రీ శ్రీనివాసరావు వందన సమర్పణ చేశారు.

కాంట్రాక్టులపై దర్యాప్తు

(వెనుక పేజీ తరువాయి)

విడిచిపెట్టరాదని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు అన్నారు.

ఈ వ్యవహారాన్ని దర్యాప్తు చేసేందుకు సభా సంఘాన్ని నియమించాలని, లేదా సమగ్రతతో సమస్యను నిర్మాణ సంస్థను రద్దు చేయాలని లోక్‌దళ్ సభ్యుడు శ్రీ పి. జనార్దనరెడ్డి కోరారు.

నిర్మాణ సంస్థను రద్దుచేసే ప్రశ్న లేదని మంత్రి శ్రీ సుధాకరరావు స్పష్టం చేశారు.

ఈ దశలో సభా నాయకుడు, న్యాయ శాఖామంత్రి శ్రీ ఇ. అయ్యపురెడ్డి జోక్యం చేసుకుని, ఈ అంశం ప్రభుత్వ సంస్థల వ్యవహారాలను పరిశీలించే శాసనసభా కమిటీ చూస్తున్నదని అన్నారు. ఒక ప్రభుత్వం గంటల వ్యవధి లేకుండా సమస్య కాదని, సభ్యులు సమాచారం రాబట్టడానికి ప్రశ్నలు వేయవలసి గాని, విధానాల గురించి చర్చించేటప్పుడు వేయరాదని అన్నారు.

సభాపతి శ్రీ కోన ప్రభాకరరావు మాట్లాడుతూ, ప్రభుత్వం ఆమోదించిన విధానానికి విరుద్ధంగా, నిర్మాణ సంస్థ కంట్రాక్టులు కుమ్మేస్తున్నదని, వారి ప్రశ్నలు సమంజసమని అన్నారు.

శ్రీ సుధాకరరావు మాట్లాడుతూ సభా సంఘాన్ని నియమించే విషయం సభా నాయకునిదని అన్నారు. తాము యోచిస్తున్న విచారణ సంఘంలో అధికారులు, ఇంజనీర్లు, ఇరువురు కూడా వుండగలరని అన్నారు. ఏవిధమైన దర్యాప్తు జరించడానికైనా తమకు అభ్యంతరం లేదని శ్రీ సుధాకరరావు విమర్శించారు.

లోగడ కృష్ణస్వామి సంఘం అధికార సంఘమేనని, సభా సంఘాన్ని నియమించాలని జనతా నాయకుడు శ్రీ ఎమ్. బైపాల్‌రెడ్డి అన్నారు.

జంటనగరాలలో సినిమాలు

తెలుగు : అగ్నిపూలు—అరకులోయ 35, శామ్, విమల్, పారడైజ్, శ్రీదేవి. ప్రేమాభిషేకం—సుదర్శన్35, అంజలి. గరగుమంగ—సంధ్య 70. రామబాణం— జగత్, జేబు దొంగ—శారద. ప్రేమపిచ్చి— ప్రభాత్35. తోడుదొంగలు— సుదర్శన్ 70. సర్దార్ పాపారాయుడు—నోబుల్. సువర్ణసుందరి—మీరా, చిత్రాణి. గోపాలరావుగారమ్మాయి—నర్తకి. పూరికిమొనగాడు—వెంకటేశ 70. శ్రీకాకుళం ఆంధ్రుపోలిమ్ముకద — సెలెక్ట్. పండంటిజీవితం— రాయ్‌థియేటర్,సత్యం 70. నర్కస్ రాముడు— బాలాజీ. ఆకరిరాజ్యం— శాంతి. శుభోదయం— సాగర్. ఎవరుదేవుడు —సంగం, అలంకార్. మోసగాడు— రాజ్యేశ్వర్.

హిందీ : బర్‌సాత్‌కి ఏక్ రాత్—నవ్‌రంగ్, ప్రభాత్,సుధ, స్కైలైన్, శ్రీరమణ 70, గౌతమ్. క్రాంతి—వెంకటరమణ 70, ఆశా. నటరాజ, సురభ్—రామకృష్ణ 35. అప్సారి — రామకృష్ణ 70, నారాజ. దాగ్—జుబ్లీ. సి. ఐ. డి. 909— జియా, మేరే బ్రందం మేరే దోస్త్—అంబ 70. లవ్ ఇన్ టోక్యో—మినర్వా. సుహాగ్— కల్పన. షాన్—వంతోష్ 40. దిల్ అప్నా ప్రేత్ పరాయ్— అశోక్. నాఖుదా— రాయల్, మంజు పతిత—విసిపాలస్. దోస్తానా— ప్రభాత్70. దిల్ హీ తో హై— అత. తోడీసే జేవ్‌సా— సుభాష్. చాల్ దేశేష్—అల్కా. రామ్ బల రామ్—దిల్‌షాద్. సిడిన్ సిస్‌కా—శోభన. మధుమతి— కృష్ణ. మేరాగావ్ మేరా దేశ్ — ప్రకాశ్. విరి క్రసాంబబా— శ్రీకృష్ణచిత్ర మందిర్. రీవార్—బసంత్, పంచమహల్.

ఇంగ్లీషు : నో బడీ లవ్స్ ఫర్ ఎవర్— విక్రాంతి ఇట్స్‌హాట్‌ఫర్‌పారడైజ్— ఫర్‌హిన్ 70.సిల్క్స్— సంగీత్70.ది కారిచెస్ ఫాక్స్ —సప్న 35 ఎన్‌జంజ ఇన్ ఏ తాజండ — ప్లెజా బుర్లెట్ ట్రయిన్ — శ్రీనివాస 35 ది మాన్ విత్ ది గోల్డెన్ గన్ — కిశోర్ సినిమా సెవెన్ బ్రైడ్స్ సెవెన్ -ఆనంద్. ది గీస్ ఇన్ బాగ్దాద్ — అమరావతి 70. ది పైరేట్ రైడ్స్ ఆఫ్ డ్రుపా—షహీన్— 35. ది ఫ్లైట్—లిబర్టీ, డే ఆఫ్ ది లవ్ మర్స్—టివోలి. దిహాస్పిటల్—స్టార్లింగ్35

మలయాళం : ఎట్ లెడి వాంటెడ్— లైట్‌హౌస్ సెర్పీ క్రేజ్ లేడీ—డ్రీంలాండ్.

ఉదయం సినిమాలు

తెలుగు : ఆడుపడుచు—మీరా. సువర్ణ సుందరి—లక్ష్మి 70. జయసింహ—వెంకటేశ 70. కళ్యాణచక్రవర్తి—సుదర్శన్ 35 కొండవీటిరాజు—సుదర్శన్70. మాయాబజార్—మనోహర్. పూరికి మొనగాడు—మంజు. స్వామియే శరణం అయ్యప్ప—అంజలి. సుబాష్. ఆకరిరాజ్యం — నటరాజ. నా మొగుడు బ్రహ్మచారి — రాజేశ్వర్, ప్రభాత్ 70. నత్తినుక్కులాలు—అజంతా, పాపంపసివాడు —శ్రీదేవి. సంసారం—కల్పన. అనే కళ్లు— బాలాజీ.మిన్నుమ్ము—పారడైజ్.జ.అల్లరిబుల్లోడు —బసంత్. జుక్తి— నర్తకి. ఎత్తుకు పైఎత్తు— విక్రాంతి. లక్ష్మీటాక్సీ— వెంకట రమణ 70. నూనెపుడు పిపా నీరుండు— అమరావతి70. శ్రీకృష్ణార్జున యుద్ధం—శాంతి. హేమాహేమీలు—ప్రభాత్ 35. నాకూ స్వాతంత్ర్యం వచ్చింది— సాగర్ . అలాఉద్దీన్ అద్భుత దీపం—సుభాష్.

హిందీ : లవ్‌స్టోరి—సంగీత్ 70. మాన్ అభిమాన్—సప్న 35. జస్టిస్‌కా తరాజు— సంతోష్ 70.ఖదూంద్—రీజెంట్. కేర్‌లీరాకా —దిల్‌షాద్.అదాలత్—అశోక్.నాగిన్—అనంద్ ఆంధీ—జమ్బుడీ. బ్రిడిస్—కొహినూర్. కాలన్—సన్‌రంగ్. ట్యాక్సీ—సుదర్శన్70.

మలయాళం :— వాంటెడ్ లేడీ— షహీన్35. సెక్రీకేజీలేడీ—శ్రీనివాస 35.

సమాజన్యాయం చేకూర్చేందుకు భారత్ కంకణం: ప్రధాని పకటన

న్యూఢిల్లీ, మార్చి 18:

కార్మికులకు పారిశ్రామిక న్యాయం సమకూర్చడానికి భారత్ గట్టి పూనికతో వున్నదని, ఒక తరాన్ని క్రితం పాశ్చాత్య దేశాల కార్మికులను వినియోగించుకున్నట్లు భారత్ ఎట్టి పరిస్థితులలోను చేయదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రకటించారు.

"అభివృద్ధి విషయంలో ట్రేడ్ యూనియన్ పాత్ర" అనే విషయంపై స్వేచ్ఛ ట్రేడ్ యూనియన్ల అంతర్జాతీయ సమాఖ్య ఏర్పాటు చేసిన మూడు రోజుల ప్రపంచ మహాసభను ప్రారంభిస్తూ, పారిశ్రామిక విప్లవ సమయంలో పాశ్చాత్య దేశాలు స్వేచ్ఛకోసం కార్మికులను అతి నీచంగా వినియోగించుకున్నాయని, కార్మికులను, స్త్రీలను, పిల్లలను అతి నికృష్టమైన పరిస్థితులలో వుంచాయని శ్రీమతి గాంధి అన్నారు.

ధనిక దేశాలలో అసులలోవున్న సూత్రాలను యిప్పుడున్న వెనుకబాటుతనం దేశాలకు వర్తింపచేయడం వల్ల ఈ దేశాల అభివృద్ధి దెబ్బతింటుందని, సుస్థిరతకు ప్రమాదకరమని ఆమె అన్నారు. దీనితోడు పర్యావరణ దేశాలు యిప్పుడు పేదరాల పెరుగుదల యంత్ర సామగ్రి ధరల పెరుగుదల, పారిశ్రామిక పరిజ్ఞానానికి అయ్యే ఖర్చు పెరుగుదలను ఎదుర్కొంటున్నాయన్నారు. కార్మికులభద్రత, ఆరోగ్యం, పారాలను కాపాడాలనే విషయంలో బేధాభిప్రాయమంటూలేదని శ్రీమతి గాంధి అన్నారు.

వ్యవస్థీకృతమైన యూనియన్‌ల అధికారము పెన్న నిర్మూలనకు దారి తీస్తుందని, జీవనానికి పరిపడ పేరుగా కావాలనే పాక్కు కార్మికులకు వుందని, అయితే ఈ జీవనానికి పరిపతి పేరుగాన్ని వాస్తవిక పరిస్థితులను బట్టి నిర్ణయించవలసి వుంటుందని ఆమె అన్నారు.

చాలా దేశాలలో సిరుద్యోగ సమస్య చాలా క్లిష్టంగా వుందని, ప్రభుత్వాలు సహాయ చర్యలు తీసుకోలేని స్థితిలో వున్నాయని శ్రీమతి గాంధి అన్నారు. ఉద్యోగావకాశాల కల్పనకు ప్రాధాన్యత వుండాల్సిన? కార్మికులు ఎక్కువగా కావలసివచ్చే లేదా ఉద్యోగావకాశాలు కల్పించే కొత్త ప్రాజెక్టులలో పెట్టుబడులు పెట్టే బదులు మన కార్మికులలో మంచి వేతనాలు పుచ్చుకునేవారి వేతనపు స్కేళ్లను మెరుగు పరచేందుకు ద్రవ్యధారలను కేటాయించాలా? అని ఆమె ప్రశ్నించారు.

వివిధ రాజకీయ సిద్ధాంతాలతో ట్రేడ్ యూనియన్‌లు ఎక్కువగా పెరిగి పోవడాన్ని తీవ్రమైన సమస్యగా శ్రీమతి గాంధి అభివర్ణించారు. కొన్ని యూనియన్‌లు తమ ప్రాబల్యాన్ని విస్తరించుకోవడమే ప్రధానంగా పట్టించుకుంటున్నాయని, ముఖ్యమైన రంగాలలో ఉత్పత్తి ఆగిపోవడమే గాకుండా కొన్ని ఫ్యాక్టరీలు కూడా దెబ్బతిని పోతున్నాయని, విద్యుత్ కేంద్రాలు, ఆస్పత్రులు మూసి వేయబడుతున్నాయని, సమాజాన్ని బెదిరించి దోపిడీకోవడం జరుగుతోందని శ్రీమతి గాంధి అన్నారు.

ట్రేడ్ యూనియన్ నాయకులు కార్మికులలో పారిశ్రామిక సంక్షేమ భావాలు కల్పించాలని, కార్మిక తరగతిలోనే పరిస్థితులు తమంతట బాగారేని వర్గాల సమస్యలను వారికి ఎరుక పరచాలని, లుకి వారి ప్రధాన బాధ్యతలలో ఒకటని ఆమె అన్నారు.

సహకార సంస్థల్లో నిధుల దుర్వినియోగం

(వెనుక పేజీ తరువాయి)

రంగంలో వుండాలని ఆయన అన్నారు.

రాష్ట్రంలో సహకార సంస్థలో దుర్వినియోగానికి సంబంధించి 1086 కేసులు వున్నాయని వాటిలో 171 కేసులు పరిష్కారం అయ్యాయని మంత్రి తెల్పారు.

ఈ సంస్థలో మొత్తం రూ. 3.31 కోటు దుర్వినియోగం జరిగినట్లు అలాగణలు వున్నాయని, ఇంకా రు. 3.75 కోట్లు దుర్వినియోగం చేసిన వారిపుడి రాబట్టవలసి వుందని మంత్రి చెప్పారు.

గ్రామీణ ప్రాంతాల్లో సహకార పరపతి సంఘాల భవనాలు, గ్రామీణ గిడ్డంగుల నిర్మాణానికి ప్రపంచ బాంకు రు. 26 కోట్ల వితరణ మంజూరు చేసిందని శ్రీ అనిల కుమార్ రెడ్డి తెలిపారు. పిమియదారుల సహకార సమాఖ్యను పటిష్టం చేసి, గ్రామాల్లోని సహకార సంఘాల ద్వారా కూడా నిత్యావసర వస్తువులు ప్రజలకు సరఫరా చేయాలని యోచిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

అటవీశాఖ పద్దులు

అటవీశాఖ పద్దులపై చర్చకు అటవీ శాఖమంత్రి శ్రీ ఎం. ఎ. అజీజ జవాబిస్తూ, అడవుల పెంపకానికి అధిక ప్రాధాన్యం యివ్వబడుతున్నదని పెరటి తోటలు, పెంపకం కూడా జరుగుతుందని అన్నారు.

బీడీలకు వృత్తిలో వున్న కార్మికులకు ప్రతికట్ట ఆకులు ఏరినందుకు అదనంగా ఒక పైసా ఎంతమేర చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు శ్రీ అజీజ తెల్పారు.

రాష్ట్రంలోని 17 వేల హెక్టార్లలో చేపల పెంపకాన్ని వృద్ధి చేయాలని,ఇందులో స్వయం ఉపాధి కల్పనకు కూడా ప్రభుత్వం గైకొంటున్నట్లు, మత్స్యశాఖ మంత్రి శ్రీ గోకారాజుస్వామి తమ ఎద్దులపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ తెల్పారు. కొత్తేరు ప్రాంతంలో 30 నుండి 40 కోట్ల మేరకు చేపలు పెంచే ప్రతిపాదన వుందని, ఆయన చెప్పారు.

దేశ జనాభా 68 కోటు

న్యూఢిల్లీ, మార్చి 18:

స్వాతంత్ర్యానంతరం భారతదేశ జనాభా దాదాపు రెట్టింపయింది. దశాబ్దాలుగా కుటుంబ నియంత్రణ గురించి ప్రచారం సాగుతున్నా దేశజనాభా 68 కోట్లకు చేరుకున్నట్లు హోంశాఖ సహాయమంత్రి శ్రీ పి. వెంకటసుబ్బయ్య రాజ్యసభలో చెప్పారు.

అస్సాం, జమ్మూ—కాశ్మీర్ రాష్ట్రాలు మినహా దేశవ్యాప్తంగా ఇటీవల జరిగిన లెక్కల సేకరణ బట్టి లెక్కలకు అందిన నాల ప్రకారం మన దేశ జనాభా 68,38,10,051 కోట్లు. తొలగా సేకరించి జరగని అస్సాం, కాశ్మీర్ రాష్ట్రాలలో జనాభా ఏ మేరకు వుండవచ్చో ఉజ్జాయింపుగా లెక్కించి కలిపారు.

1951 సం. జనాభా లెక్కల ప్రకారం దేశ జనాభా 36 కోట్లు. స్వాతంత్ర్యానంతరం నాలుగేళ్ళకు తీసిన లెక్క ఇది.

అస్సాంలో జనాభా లెక్కలు ఎప్పుడు సేకరించేది ఇంకా నిర్ణయం కాలేదని, జమ్మూ కాశ్మీర్‌లో మాత్రం ఏప్రిల్ 20వ తేదీ నుంచి ఈ కార్యక్రమం మొదలవుతుందని శ్రీ వెంకటసుబ్బయ్య చెప్పారు.

1971 సం. లెక్కల ప్రకారం దేశ జనాభా 54,81,59,652.8. పదేళ్లలో జనాభా పెరుగుదల రేటు 24.75 శాతం.

దేశ జనాభాలో స్త్రీల కంటే పురుషుల సంఖ్య ఇప్పటికీ కొద్దిగా ఎక్కువగానే వున్నది. పురుషుల సంఖ్య 35,33,47,249 స్త్రీల సంఖ్య 33,04,62,802.

1971 సం. లెక్కల ప్రకారం పురుషుల జనాభా 28.4 కోట్లు కాగా, స్త్రీల జనాభా 26.4 కోట్లు.

1981 సం. లెక్కల ప్రకారం అక్షరాస్యుల సంఖ్య 23,79,91,932.ఇందులో పురుషులు 15,88,37,215 కాగా స్త్రీల సంఖ్య 7,91,54,717.

ఈ లెక్కల ప్రకారం మొత్తం జనాభాలో 36.17 శాతం మాత్రమే అక్షరాస్యులు. పురుషుల్లో 46.74 శాతం అక్షరాస్యులు కాగా, స్త్రీలలో 24.88 శాతం మాత్రమే అక్షరాస్యులుగా వున్నారు.

మరింత సమగ్రమైన లెక్కలు సమ్మతం తయారు చేస్తున్నారని మంత్రి శ్రీ వెంకటసుబ్బయ్య చెప్పారు.

మూడవ టెస్టు డ్రా

ఆక్లాండు, మార్చి 18

భారత్ న్యూజిలాండు మధ్య జరుగుతున్న క్రికెట్ పోటీలో న్యూజిలాండు నెగ్గింది. ఇక్కడ జరుగుతున్న మూడో టెస్టు డ్రా అయింది. మొదటి టెస్టు వెల్లింగ్‌టన్‌లో నెగ్గినందున, రెండో టెస్టు క్రైస్ట్ చర్చిలో డ్రా అయినందున శనివారం టెస్టు + సీరీస్‌లో న్యూజిలాండు నెగ్గినట్టయింది.

మూడో టెస్టులో భారత్ మొదటి ఇన్నింగ్స్‌లో 238, రెండో దానిలో 284 చేసింది. న్యూజిలాండు మొదటి ఇన్నింగ్సులో 366 పరుగులు, రెండో ఇన్నింగ్సులో 5 వికెట్లు నష్టానికి 95 పరుగులు చేసింది. వెలుతురు చాలకపోవడం వల్ల ఆట ఆగిపోయింది. ఇంకో 62 పరుగులు చేస్తే ఈ టెస్టు కూడా నెగ్గి ఉండేది.

హైదరాబాదు, మార్చి 18:

ఖమ్మం జిల్లా భీమవరి గ్రామంలోను, నిజామాబాదు జిల్లా బీన్:గల్లలోను ఉన్న రెండు మండల డిపోలకు 15లోపలు లైసెన్సులను డ్రగ్ కంట్రోలరు సస్పెండ్ చేశారు.

మంత్రి జాప్యంగా రావడంపై అసెంబ్లీలో సభ్యుల ఆగ్రహం

ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 18:

పరిచేలకు దోమకాటు గురించి ఒక ప్రకటన చేయవలసిన వ్యవసాయశాఖమంత్రి శ్రీనాదెండ్ల భాస్కరరావు సమయానికి సభలో లేకపోవడం పట్ల శాసనసభలో అప్పిపక్షాల సభ్యులు బుధవారం ఆగ్రహం వ్యక్తపరిచారు.

ప్రశ్నోత్తరాల అనంతరం కాంగ్రెస్(ఐ), సభ్యుడు శ్రీ బి. నిరంజనరావు డెల్టా ప్రాంతంలో దోమకాటు వల్ల పరి పంటకు సంభవిస్తున్న నష్టాన్ని గురించి, సభా కార్యక్రమంలోని 329 వ నిబంధన ప్రకారం మంత్రి దృష్టికి తెచ్చారు. ఆ సమయంలో మంత్రి సభలో లేకపోవడం సభ్యులు ఆగ్రహం చెందారు.

మంత్రి గైరోహాజరు కావడం తీవ్రమైన విషయమని, సభను కించపరచడమేనని, వారిని గట్టిగా హెచ్చరించాలని, కాంగ్రెస్ (ఐ) సభ్యురాలు శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ సభాపతిని కోరారు.

తాము ఇదివరకే హెచ్చరించినప్పటికీ అతి, గతి లేదని సభాపతి శ్రీ కోన ప్రభాకరరావు అన్నారు.

శ్రీ సి. పి. ఎం. నాయకుడు శ్రీ పి. మంద కృష్ణ మాట్లాడుతూ మంత్రుల గైరోహాజరు తీవ్ర విషయమని, ఇది తరచు జరుగుతున్నందుకు నిరసనగా విమర్శించారు.

ఇదేక్కడి గ్రహపాటని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పూల సుబ్బయ్య అన్నప్పుడు, పొరపాటు, గ్రహపాటు, అలవాటుగా మారుతున్నదని సభాపతి వ్యాఖ్యానించారు.

జనతా నాయకుడు శ్రీ ఎస్. బైపాల్ రెడ్డి మాట్లాడుతూ, మంత్రులను సభాపతి హెచ్చరిస్తే చాలదని, శిక్షించాలని కోరారు.

ఈ విషయం మన్నించాలని మంత్రికి తెలుసా, ఆయన నగరంలో వున్నారా అని సభాపతి శ్రీ ప్రభాకరరావు శాసనసభ కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు.

సభ్యుడు లేవెత్తిన అంశంపై అర గంటలో ప్రకటన వచ్చేట్లు చూడగలమని సభా నాయకుడు, న్యాయశాఖమంత్రి, శ్రీ ఇ. అయ్యపురెడ్డి హామీ ఇచ్చారు. మంత్రి శ్రీ నాదెండ్ల నగరంలో వున్నారని న్యాయశాఖ మంత్రి చెప్పారు.

మంత్రులు గైర్ హాజరవుతుంటే శ్రీ అయ్యపురెడ్డికి చీమ కుట్టినట్లయినా లేదని లోక్‌దళ్ సభ్యుడు శ్రీ పి. జనార్దన రెడ్డి అన్నారు.

మరికొంత సేపటికి సభలో ప్రవేశించిన వ్యవసాయమంత్రి శ్రీ నాదెండ్ల భాస్కరరావు ఆలస్యంగా వచ్చినందుకు వివరాలు వెల్లబుచ్చారు. ట్రాఫిక్ విరిపోవడం వల్ల ఆలస్యమయిందని, శాసన సభ అంటే తమకు అత్యంత గౌరవం వుందని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటన పునరావృతం కాకుండా చూడగలమని శ్రీ భాస్కరరావే రాన్నారు.

వరికి దోమ తెగులు గురించి శ్రీ నిరంజనరావు లేవెత్తిన అంశంపై మంత్రి శ్రీ భాస్కరరావు ఒక ప్రకటన చేస్తూ, ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లా, నెల్లూరు, ప్రకాశం జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో దోమ తెగులు వల్ల 257547 ఎకరాలు దెబ్బతిన్నదని అన్నారు. జనవరి మొదటివారంలోనే ఈ తెగులు గమనించబడిందని, వివిధ తెగుళ్ల నుండి పైర్లను రక్షించేందుకు వ్యవసాయశాఖ చర్యలు కైకొంటున్నారని ఆయన తెల్పారు. ఈ తెగులను ఎదుర్కొనడానికి వ్యవసాయశాఖ ఈ ఆరు జిల్లాలకు రు. 34.5 లక్షల మంజూరు చేయాలని ఆయన విమర్శించారు. వంట దిగుబడి దెబ్బతినకుండా, తెగుళ్లను అదుపు చేయడం జరిగిందని శ్రీ భాస్కరరావు చెప్పారు.

కంట నష్టాన్ని వ్యవసాయ, రెవిన్యూశాఖ మంత్రులు పర్యటించి మదింపు చేయాలని, నష్ట పరిహారాన్ని అందించాలని శ్రీ నిరంజనరావు కోరారు.

రంగారెడ్డి జిల్లాలో కరువు నివారణకు శాశ్వత ప్రాతిపదికపై గొట్టపు బావుల తవ్వకం

హైదరాబాదు, మార్చి 18:

రంగారెడ్డి జిల్లాలో చేపట్టిన కరువు నివారణ సహాయక కార్యక్రమాలలో శాశ్వత ప్రాతిపదికపై గొట్టపు బావులు తవ్వడానికి ప్రభుత్వం కార్యక్రమంపై దృష్టిని కేంద్రీకరించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టరు శ్రీ ఏ. పి. వి. ఆర్. శర్మ సూచించారు.

శాశ్వత ప్రాతిపదికపై గొట్టపుబావుల తవ్వటం వల్ల భవిష్యత్తులో దుర్భిక్షాలు కాలు ఏర్పడినప్పటికీ సంవత్సరాలు సమస్య ఉండదని శ్రీమతి అభిప్రాయపడ్డారు.

ఈ జిల్లాలో కరువు నివారణ సహాయక చర్యలకు గాను మొదటిదశలో 1 కోటి 20 లక్షల రూపాయలని ప్రభుత్వం మంజూరు చేసిందని, ఇదిగాక మరో 40 లక్షల రూపాయలు కావాలని తమను అడిగిన ప్రతి పనికి 10 లక్షల రూపాయలను మాత్రం, ప్రభుత్వం మంజూరు చేసిందని ఆయన చెప్పారు.

రంగారెడ్డిలోని పాయల్‌పాడ్, ఇబ్రాహీంపట్నం తాలూకాలలో మంచినీటి కొరత తీవ్రంగా ఉన్నదని, ఈ తాలూకాలోని సింగారం, ఆరుట్ల అనే గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేస్తున్నామని ఆయన చెప్పారు.

మంజూరు అయిన 130 లక్షలలోను దాదాపు 83 లక్షల 50 వేల రూపాయలు ఇప్పటికే మంచినీటి కొరత తీర్చడానికి ఖర్చుపెట్టామని శ్రీ శర్మ తెలిపారు. ఈ పెట్టుబడి డబ్బులో 300 క్రొత్త గొట్టపు బావులను మరో 300 క్రొత్త బావులను త్రవ్వడానికి, నీరు ఇంకిపోయిన మూడు వందల గొట్టపు బావులను అయిదు వందల ఇతర బావులను బాగుచేయడం జరిగిందని ఆయన అన్నారు. ఇదిగాక 150 కమ్యూనిటీ సోర్సు బావులను కూడా త్రవ్వామని ఆయన చెప్పారు.

వ్యవసాయ కూలీలకు పని కల్పించడానికి ఎనిమిది లక్షల రూపాయలతో వివిధ గ్రామాలలో ఇటువంటి పనులు చేపట్టడం జరిగిందని, ఇందులో 15 లక్షల రూపాయలతో పాటశాల భవనాలు నిర్మించామని చెప్పారు. ఈ జిల్లాలో చాలా చోట్ల పాటశాలలు పూరి గుడిసెలలోను, చెట్లక్రింద నిర్వహించబడుతున్నాయని ఆయన తెలియజేశారు.

హరిజనవాడలో త్రవ్విన బావులను వాటివలన లాభం పొందే వ్యక్తులకే అప్పగించే కార్యక్రమం అమలుపరుస్తామని, దీని వలన వారికి కూలి దొరకడమే కాకుండా ఇద్దరికి పని చేస్తారని ఆయన అన్నారు.

జిల్లాలో ఉపాధి హామీ పథకం గాను 11 లక్షల రూపాయలు కేటాయించామని, వీటిలో 6 లక్షలు ఇప్పటికే ఖర్చుచేశామని, మిగతా అయిదు లక్షల రూపాయలకు గాను గురజాల నుండి పరగడ్డని కొని లారీల ద్వారా సరఫరా చేయడం తలపెట్టినట్లు ఆయన చెప్పారు. ఇప్పటివరకు ఖర్చు చేసిన మొత్తంలో అనుభవాలలో ఎక్కువగా ఇచ్చిన సలహాలను కొన్ని గ్రామాలకు ఒక్క శ్రీ అనుసరించి పని చేయడం జరిగిందని ఆయన అన్నారు.

జిల్లాలో ఇటీవల పదిహేళ్లవర్షం వలన దాదాపు 15 లక్షల రూపాయలవిలువచేసే పంటలు దెబ్బతిన్నట్లు అంచనా వేయడం జరిగిందని చెప్పారు. వడగళ్ళవాన వల్ల దెబ్బతిన్న పూరిళ్ళకు ఒక్కొక్కదానికి 150 రూపాయలు మంజూరు చేసినట్లు ఆయన చెప్పారు.

జిల్లాలోని శాసన సభ్యులు, సంబంధించిన మంత్రులు కరువు నివారణ సహాయక కార్యక్రమాలన్నీ చక్కగా అమలు జరిగేలా చూస్తూ, తగిన సలహాలు ఇస్తున్నారని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ప్రభుత్వ శ్రీమతి గాంధి పర్యటన ప్రాంతాలకు పరదేశీయం ప్రాంతాలలో సహాయం చేయడానికి రూపాయి దాటిన 12 మాత్రల కార్యక్రమం ఈ జిల్లాలో సక్రమంగా అమలు జరుగుతున్నదని శ్రీ అన్నారు. తమ సంతృప్తిని వ్యక్తం చేశారు.

(హి. వ.)

రంగారెడ్డి జిల్లాలో కరువు నివారణకు

న్యూఢిల్లీ, మార్చి 18:

దేశంలో మండే చమురుపై రాష్ట్రాలకు చెల్లించే రాయల్టీని కేంద్రం టన్నుకు రు. 42 నుంచి రు. 61 కు పెంచినట్లు పెట్రోలియం, రసాయనాల మంత్రి శ్రీ పి.సి. సేథీ లోక్‌సభలో ప్రకటించారు.

మండే చమురుపై రాష్ట్రాలకు రాయల్టీ హెచ్చింపు

ఆంధ్ర ప్రదేశ్ హౌసింగ్ బోర్డు—హైదరాబాద్

సుల్తాన్‌పేట్ "మెహబూబ్ మాన్షన్" రిజిస్టరాఫీసు పాత భవనమును కూలగొట్టి, శిథిలములను తొలగించి, స్థలమును మామూలు చూపుటకు సరిచేయు పనికి సీలుచేసిన టెండర్లు కోరబడుచున్నవి.

దరఖాస్తులు అందుటకు చివరి తేది	31—3—1981.
టెండరు షెడ్యూలు ఖరీదు	రూ 6.30

గంటల పంచాంగం

1981 సం. మార్చి 19 గురువారం శ్రీ రుద్రి నామ సంవత్సర ఫాల్గుణ శుద్ధ చతుర్దశి సా. 7—21, పూ. వ. 1—56, సర్వజిత్ సం. 8—43 ల 10—26 కు.

1981 సం. మార్చి 20 శుక్రవారం శుద్ధ పూర్ణిమ రా. 8—52 ఉ. వ. 4—05, మృత్యు సం. 9—46 ల 11—31 కు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)

ఆంధ్రపత్రిక

ఒకరులేయని యొకరింపని
నరవర యత్నపీయము తన మనింబువకిగి రి
వారులకు నవి సేయకునికి
వలాయనము నరమ ధర్మవిధులకెల్లన్.
(మహాభారతము)

శ్రీ రుద్రి నామ సం. ఫాల్గుణ శుద్ధ చతుర్దశి
గురువారం

ఎల్ సాల్వడార్ : రీగన్ వైఖరి

ఆఫగనిస్తాన్‌లో కలుగు చేసుకున్నందుకు రష్యా నేరుగానూ, పరోక్షంగానూ విమర్శకి గురి అవుతోంది. ఆఫగనిస్తాన్‌లో రష్యా అనుభవం వియత్ నామ్ అమెరికా అనుభవం వంటిది కాగలదని కొందరు అంటున్నారు. అమెరికా వియత్ నామ్‌ని వదులుకున్న తరువాత ఆ దేశం విధానాలని పరిశీలించే వారికి ఇప్పుడు ఎల్ సాల్వడార్ చర్చకి వస్తువుగా దొరికింది. దక్షిణ అమెరికా ఖండంలో ఉండేదేశాలు ఇంచుమించు అన్నీ వెనుకబడి ఉన్నవే. వీటిలో పాశ్చాత్య దేశాలలో కనిపించే ప్రజాస్వామ్య సంప్రదాయాలుకూడా బాగాలోపించి ఉన్నాయి. ఇక్కడ నియంతల పాలనసామాన్యంఅయిపోయింది. ఈ ఖండంలో తమకి వ్యతిరేకంగా ఉండేవారిని సహించరాదని అమెరికాని పాలించేవారు చాలా కాలం నుంచే అంటున్నారు. వారి ఇష్టప్రకారం దక్షిణ అమెరికాలో అన్నీ వారికి స్నేహంగా ఉండే ప్రభుత్వాలే కొనసాగటం లేదు. క్యూబా ద్వీపమే కీ. శే. జాన్ ఎఫ్ కెన్నెడీ ప్రయత్నాలకి లొంగలేదు. తమ స్వంత సమాజంలో అధికార దుర్వినియోగాలని తీవ్రంగా ఖండించేవారు (వామ, దక్షిణ పక్షాలలో వేటికి చెందినప్పటికి) ఇతర దేశాలలో కొనసాగినా ఫరవాలేదని అనేవారు పాశ్చాత్య దేశాలలో కనిపించటం కొంచెం అశ్చర్యం కలిగించేట్లుగానే తగినంత నిజం ఉందని ఉంటుంది. పశ్చిమ ఆసియా, ఆఫ్రికాలో అగ్నియి ఆసియి లలో గతి రెండు మూడు దశాబ్దాలలో జరిగినదంతా అమెరికావారి నియంతలని బలపరిచే విధానం ఫలించలేదని స్పష్టంగా తెలుపుతుంది. దక్షిణ అమెరికా ఖండంలో తిరిగి ఇదే విధానాన్ని అనుసరించటం మంచిది కాదన్న హెచ్చరికలు వినపడుతూనే ఉంటాయి. దక్షిణ పశ్చిమ వారుగా పిలువబడేవారు నియంతృత్వాన్ని కొనసాగిస్తే వాము పక్షానికి చెందిన వారుగా వర్ణింపబడేవారు తమ నియంతృత్వాన్ని నెలకొల్పటం తేలికవుతుంది. మచ్చుకి పోర్చుగల్, ఇథియోపియా, సిరియా, ఉగాండా, ఉభయ కొరియా దేశాలు, ఇరాన్, పాకిస్తాన్‌ల ఇటీవలి చరిత్రని పరిశీలించి చూసినట్లయితే వామ దక్షిణ సిద్ధాంతాలుగా పిలువబడే వాటి మధ్య తేడాలు ఏమిటో, ఎలువంటివి ఎక్కువగా పనికివచ్చాయో చెప్పటం కష్టం అనిపిస్తుంది. చెప్పలేనంత చమురు లేక పెట్రోలు సంపదకల సమాజాలు పాశ్చాత్య దేశాల సహాయం లేకుండా అభివృద్ధి చెందలేక పోతున్నాయి. అయితే, బయటివారి పెత్తనం లేకుండా ఉంటే అభివృద్ధి మరింత సునాయాసంగా వీలుకావచ్చునని మాత్రం అనుకోవచ్చు. దక్షిణ అమెరికా ఖండంలో ఆర్థిక వ్యత్యాసాలు చాల అధికంగావుంటాయి. ఇక్కడ జాతుల మిశ్రమం కొంచెం అధికంగానే జరిగినప్పటికి మొత్తం మీద స్పెయిన్, పోర్చుగల్‌లనుంచి వలస వచ్చిన వారి సంతతికి చెందిన వారుగా గుర్తింపబడేవారు. అనాదిగా అక్కడే ఉంటున్నవారిని అణచి ఉంచుతున్నారంటే అతిశయోక్తి కాదు. శ్వేతజాతివారు భూగోళం అంతటా అనుసరిస్తూ వచ్చిన పద్ధతులు యింకా కొనసాగుతున్నాయనటానికి ఇదొక నిదర్శనం. ఎల్ సాల్వడార్‌లో అధికారంలోఉన్న వర్గం దమననీతిని అనుసరిస్తోందని నమ్మేవారే ఎక్కువమంది ఉంటారు. వీరిని పడగొట్టడానికి కొందరు వామ పక్షపు గెరిల్లాలు ప్రయత్నిస్తున్నారు. వీరికి రష్యా, క్యూబాల మద్దతు ఉన్నట్లు అమెరికావారు అనటంలో ఆశ్చర్యంలేదు. వారికి అటువంటి బాసట లభించటమూ నేటి పరిస్థితులలో సహజంగానే ఉంటుంది అయితే వామపక్షపు గెరిల్లాలు నెగ్గకపోగా క్రమంగా అధికారంలో ఉన్న వారిదే పయిచెయ్యిగా ఉన్నదని చెప్పబడుతోంది. దీనికితోడు ఎల్ సాల్వడార్‌లో భూసంస్కరణ ఎంతోకొంత మొదలయినట్లు వార్తలు సూచిస్తున్నాయి. ఇదంతా నిజమయితే అమెరికా అధ్యక్షుడు శ్రీ రీగన్ ఎల్ సాల్వడార్ విషయంలో వంతం పట్టనక్కర లేదు. పట్టటం లేదనే కొందరు రాజకీయ వ్యాఖ్యాతలు అంటున్నారు, వీరివ్యాఖ్యానాలలో తగినంత నిజం ఉందని ఉంటుంది. పశ్చిమ ఆసియా, ఆఫ్రికాలో.

మాయమైన న్యాయమూర్తి

న్యూఢిల్లీ, మార్చి 18 :

రాజస్థాన్‌లోని రుంరున బిల్లా, సెషన్స్ జడ్జి శ్రీ ఎం. ఆర్. మిత్రూకా సోమవారం నుంచి కనపడటం లేదని పోలీసులు చెప్పారు.

శ్రీ మిత్రూకా ఉత్తర ఢిల్లీలోని సివిల్ లైన్స్‌లో ఒకస్థానిక సెషన్స్ జడ్జి వివాహంలో భోజనానికి వెళ్లారు. సోమవారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో ఏదో ఒక వ్యక్తితో పాటు అయన వెళ్లారు. శ్రీ మిత్రూకా జీపును అయన వెంట కొద్ది దూరం వెళ్ళాడు, కాని, ఇంటికి వెళ్ళమనేందుగా శ్రీ మిత్రూకా అతన్ని కోరారు.

న్యాయవ్యవస్థ కుదేలయిన శ్రీ మిత్రూకా ఇటీవల తీర్పులిచ్చారు. వీరు కొందరి వ్యవహారాలు బట్టబయలు చేయబోవారని, ఈ వ్యక్తులే అయనను ఎత్తుకుపోయి వుండవచ్చునని శ్రీ మిత్రూకా బంధువు ఒకరు చెప్పారు.

శ్రీ మిత్రూకా రాజస్థాన్ ఉన్నత న్యాయస్థానానికి సభ్యులు. ఢిల్లీలో వీరు హిందీరోడ్ పద్ద నివాసం ఉన్న చోట్లనుండి అయన భార్యపై ఏదో చేయి చేసుకున్నారు. ఈ వెల తొమ్మిదన రోజు అయన స్థానిక సెషన్స్‌జడ్జి ఇంటికి వచ్చారు. శ్రీ మిత్రూకా జాడ తెలుసుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని పోలీసులు చెప్పారు.

సమాచార పౌర సంబంధశాఖ శివ తరగతి ఉద్యోగుల సంఘం

హైదరాబాదు, మార్చి 18:

సమాచార, పౌర సంబంధ శాఖ నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం వార్షిక సర్వసభ్య సమావేశం నగర ప్రధాన సంఘం అధ్యక్షులు శ్రీ లతీఫ్ భాయ్ అధ్యక్షతన జరిగింది. అయన సభ్యులలో జరిగిన వార్షిక వ్యయాలలో దిగువ పేర్కొన్న వారు ఎన్నికైనారు.

అధ్యక్షులు— శ్రీ ఎం. గండయ్య, ఉపాధ్యక్షులు— శ్రీ టి. జోసెఫ్, ప్రధాన కార్యదర్శి— శ్రీ పి. కాలేరు, సంయుక్త కార్యదర్శి— శ్రీ డి. నరసింహులు, సంఘటన కార్యదర్శి — వహీద్ అలీ, కోశాధికారి — శ్రీ బాజా హుస్సేన్.

వీరే ఏడుగురు కార్యనిర్వాహక సభ్యులు కూడా ఎన్నికైనారు.

ఆదిలాబాద్ జిల్లాకు అన్యాయం

ఆదిలాబాద్ జిల్లా మన రాష్ట్రంలో పెద్ద జిల్లా కావడమేగాకుండా ఇక్కడ వృక్ష సంపద, ఖనిజ సంపద కూడా అపారంగా కలవు. వీటి కారణం వలన అనేక పరిశ్రమలు ఈ జిల్లాలో వెలిసినవి.

కాగజ్‌నగర్‌లో కాగితం మిల్లు, బల్లార్షాలమిల్లు, బెల్లంపల్లి, సోమగూడెం, మందమర్రి, రామకృష్ణాపూర్, మంచిర్యాల మరియు ప్రక్కన గ్రామాలలో సింగరేణి బొగ్గు గనులు వ్యాపించి ఉన్నాయి. దేవాపూర్‌లో పారిశ్రామిక్ సిమెంటు కంపెనీ, మంచిర్యాలలో ఎ. సి. సి. సిమెంటు కంపెనీ, మంచిర్యాలకు 5 కి.మీ. దూరంలో కోల్ కాంప్లెక్స్ కంపెనీ వెలిసినవి. అనేక రైస్‌మిల్లులు కర్ర మిల్లులు, మట్టి పైపుల కంపెనీలు ఉన్నాయి.

ఇన్ని పరిశ్రమలు ఆదిలాబాద్ జిల్లాలో వెలిసిన, భక్కడి ప్రజలకు ఈ పరిశ్రమలలో ఉద్యోగాలు దొరుకుటలేదు. దిన కూలి వంటి ఉద్యోగాలు అందుబాటులో ఉంటాయి. ఇవి కూడ కొద్ది మందికి మాత్రమే.

అడవి ప్రాంతం, కొండ ప్రాంతం కావడం మూలంగా అనేక గిరిజన తెగలు ఈ జిల్లాలో పలుచోట్ల స్థిర నివాసం ఏర్పరచుకున్నారు.

పూట్నూరు తాలూకాలో పలు గిరిజన తెగలు నివసించుచున్నాయి. వీరిలో ముళ్ళులు గోండులు, మధురా, కోళం, లంబడి మున్నగు వారు. గోండులలో కూడా మరి కొన్ని తెగలున్నాయి.

ఆదిలాబాద్‌జిల్లాలో పేదవి చేయటం అన్నా ఆదివాసీలు ఎక్కడికైనా వెళ్లాలన్న ముందుగా ఎదురయ్యే సమస్య కమ్యూనికేషన్‌వల్ల పొకర్యం, రహదారులు సరిగా లేకపోవడం. ఒక్కొక్క తాలూకాకు మధ్య కనీసం 150-200 కి.మీ. దూరం ఉంటుంది. చెన్నూరు, కర్ పూర్, ఆసిఫాబాద్, పూట్నూరు, బోథ్ తాలూకాల కేంద్రములకు రావాలంటే ఎటు 50 కి.మీ. నుండి కాలినడక, ఎద్దులబండ్లతో రావల్సిందే. మారుమూల గ్రామాలకు రోడ్లు పొకర్యం అసలే లేదు. వర్షాకాలంలో ఒక తాలూకాకు మరియొక తాలూకాకు సంబంధాలుండవని చెప్పవచ్చును. ఎటు వెళ్లాలన్నా మోకాలు లోతు బురద, వంతెనలు లేని వాగులు, ఇవి దాటాలంటేనే భయం. వీరు దొరకదు. తిండి దొరకదు.

అదిలాబాద్ జిల్లా సమగ్ర అభివృద్ధికి 20 కోట్ల రూపాయలు ఖర్చు కాగల ఒక ప్రణాళిక రూపొందించినట్లు కలెక్టర్ శ్రీనివాసన్ చెప్పారు, ఇవి కాగితంపైనే ఉంటాయి. విధులు సక్రమంగా ఖర్చు చేయక తిరిగి పంపిన సంఘటనలు కలవు.

ఈ మధ్యలో పూట్నూరులో జరిగిన భారీ సేద్యపు నీటి పారుదల మంత్రి జి. వి. మధుకరరావుగారి సమావేశములో గోండులు మా పేరున విడుదల అయిన నిధులు మాకొరకు ఉపయోగించబడుట లేదని మొర పెట్టుకున్నారు.

ప్రతి గ్రామానికి రోడ్లు, వేయించుట, విద్య, వైద్యం వంటి కనీస సౌకర్యములు ఏర్పాటుచేయుట, నీటి సౌకర్యము వంటి ఏర్పాటు చేయుట వంటి పనులు ప్రభుత్వం లక్షణమే చేపట్టాలి. లేనిచో ఆదిలాబాద్ జిల్లా పంచు విద్రోహులకు నిలయంగా మారగలదు.

—ఎమ్. రఘునాథరావు

దక్షిణమధ్య రైల్వే మహిళా సభ ఏర్పాటు చేసిన సాంస్కృతిక సభలో ముఖ్య అతిథిగా వచ్చిన ప్రధాన న్యాయమూర్తి శ్రీ అల్లాడి కుప్పుస్వామి సావనీరు విడుదల చేస్తున్న దృశ్యం. ప్రధాన అతిథికి ఇరువైపుల జనరల్ మేనేజరు శ్రీ టి. ఎన్. జోషి, శ్రీమతి స్నేహ జోషి ఉన్నారు. నృత్యభంగిలో ఉన్నవారు నర్తకి శ్రీమతి సంయుక్తా పాణిగ్రాహి.

అమెరికన్ ఓటు మరణశిక్షకే

బిజినెస్‌టైమ్, మార్చి 18:

ప్రపంచం అంతా ఉరిశిక్ష రద్దుచెయ్యాలని నినాదాలు చేస్తూ ఉంటే అమెరికాలో "ఉరిశిక్ష ఉంచండి బాబోయ్" అని ప్రజలు అక్రోశిస్తున్నారు. అమెరికాలో హత్యలు రోజురోజుకి పెరిగి పోతున్నాయి. రోజుకి 60 హత్యలు జరుగుతున్నట్లు లెక్కగట్టారు. ప్రజలలో భయాందోళన పెరిగింది. ఇటీవల ప్రజాభిప్రాయ సేకరణ తీస్తే ముగ్గురిలో ఇద్దరు "మరణదండన" వైపే మొగ్గు చూపారు. మరణశిక్ష ఉన్నా హత్యల సంఖ్య పెరుగుతూనే ఉంది.

అమెరికాలో కొన్నేళ్ల పాటు ఉరిశిక్ష అమలులో లేదు. అందువల్ల ప్రజలు ఇప్పుడు దాన్ని పునరుద్ధరించాలని అంటున్నారు.

సభ్యురాలి అభ్యర్థన: సభలో మంత్రి ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 18 :

రైల్వే బడ్జెట్‌పై చర్చ సందర్భంలో లోక్‌సభ సభ్యురాలు కొత్త రైలుస్టేషన్ కావాలని కోరికోరగానే రైల్వే మంత్రి శ్రీ కేదార్ పాండే ఆమె కోరికను మంజూరు చేశారు. ఇందుకు రెండు నిమిషాలుకూడా పట్టలేదు.

చర్చ సందర్భంలో సి. పి. ఐ. సభ్యురాలు శ్రీమతి గీతాముఖర్జీ అగ్నేయ రైల్వేలోని బంకీపూర్— పాపురా సబర్బన్ సెక్షన్‌లో భోగ్‌పూర్, ఎన్‌స్కూరా, మధ్య కొత్త రైల్వే స్టేషన్ కావాలని కోరారు. ఆమె కోర్కెను మంత్రి అప్పటికప్పుడే మంజూరు చేశారు.

కిష్కింధకాండ

రూమిబోల పద్మనాభ పాణి

11 వ సర్గ

ఉద్వీక్షమాణుడికిశ్చాపి
విచరాన్ మహాబలః
ఆసురక్షోభవిత్రాసకరో
ధనుమాత్రముక్త్వైకః 77

వాడిపేరు చెపి పడిందా వా గుండెలో దడ పుట్టి ఆగిపోయిందనుకో జీవ యంత్రం. కొంపతీసి ఏ మిషన ఇక్కడికి వస్తాడేమో అని జంకులోనే తిరుగుతూ ఉంటాను. అయితే అకస్మాత్తుగా ఒక్కసారి ధైర్యం. ఇరుగో ఆయా హనుమదాదులు. ముఖ్యంగా చెప్పదగినవాడు. వా మీద వీరికి ఎంత ప్రేమో చెప్పలేను. తగిన ఆలోచన చెప్తూ నన్ను కంటికి రెప్పలాగాచుతూ ఉండి కాపాడుతూ ఉన్నాడు.

ఉపబ్రంహయామే శ్లాఘ్యం
సమ్మిత్రం మిత్రవత్సల!
త్వాదృశాం పురుషవ్యాఘ్ర!
హీదృశంతి మివాశ్రితః 78

ఇంత కాలానికి దేవతాత్మకుడైన చలికొండను ఆశ్రయించుట్టు మిత్ర రత్నమూ మిత్ర వత్సలుడూ అయిన నిన్ను మిత్రుడుగా పొందగలిగాను.

కింతు తస్య బలజ్ఞోహం
దుర్గ్రా తుర్బల శాలినః
అప్రమత్తస్తతు పేక్ష్యం
సమరే తస్య రాఘవ ! 79

ఆ దుష్ట సోదరుడి బలం నే నెరుగుదును యుద్ధములో నీ బలం ఏ పాటిదో చూచి ఉండలేదు కనుక ఇలా గంటున్నాను.

సత్యమేవాహం త్వాతులయ్
నాదమాత్మే నశిష్ట యే
కర్మణిస్తస్య జీవిత్వా సత్య
కార్యం జనితం మయా 80

అంతేగాని నిన్ను వాడితో పాటుగా చెప్తున్నానని గాని, దిగదీసి వాడాడుకున్నానని గాని, ఇదిగిన్నానని గాని అనుకోకు. లోక భీకరములైన అబద్ధ చేష్టలు నే నెరుగుదును కనుక నాలో ఒక విధమైన భయం ముప్రవేశించుకుని యీలాగున వా నోట అనిపిస్తుంది.

దానం రాఘవ ! తేవాణ
ప్రమాణం ధైర్య మాత్మనః
సూచయంతి మివరం తేజో
బహ్మప్రస్థ మివానలమ్ 81

రఘువాడా ! నీ మాట ప్రమాణమూ ధైర్యమూ, ఆరాటమూ, నీదో మాటకు అంటిన విధముగా నీలో ప్రస్ఫుట పడుతూన్న తేజస్సు నిన్ను విరువురుకన్నా నిన్నుగా చెబుతున్నవి.

(శేషం)

మహిష సంతతి పరిశోధనకు విశాఖ లేక ఉంగుటూరులో ప్రాంతీయ కేంద్రం

న్యూఢిల్లీ, మార్చి 18:

మహిషసూర ప్రదేశ్ అనేది ఎక్కడుంటా పుట్టజేమాగాని ఆంధ్ర ప్రదేశ్‌మాత్రం మహిషసూర ప్రదేశ్ కాదు. అయితే శ్రీ వి. శేఖర్‌చంద్ర దేవ్ ఆంధ్రప్రదేశ్‌లో గేదెలసంఖ్య మిగతాచోట్ల కంటె ఎక్కువేనని లోక్‌సభలో చెప్పారు.

మహిషజాతి గురించిన పరిశోధనా కేంద్రం ఆంధ్రలో ఏర్పాటు చేయాలని సూచించారు. ఆరవ ప్రణాళికా కాలంలో ఇటు వంటిది ఒకటి పంజాబ్—హర్యానాలలో ఏర్పాటు చేయాలని సంకల్పించబడింది.

ఒక సభ్యుడు మహిషసూర ప్రదేశ్‌గా ఆంధ్రను పర్కొంచారు. కాని వ్యవసాయమంత్రి శ్రీ రావు వీరేంద్రపటేల్ లంగీకరించలేదు. గేదెలసంఖ్య ఆంధ్రలోనే ఎక్కువగా వుండటం సరయిన మాట కాదన్నారు. అసలు మేలుజాతి బర్రెలే అక్కడ లేవని, అమాట కొస్తే దక్షిణాది మొత్తంలోనే రేపని స్పష్టం చేశారు. "మెర్రా"జాతి బర్రెలు పంజాబ్, హర్యానాలో కనిపిస్తాయని చెప్పారు. ఈ జాతి పశువుల సంఖ్య బాగా పెంచి ఎక్కువ పాలు ఇచ్చేటట్లు చేయటం ఎలా అని ఆలోచిస్తున్నారు. మీరంత శ్రేష్ఠమైనదా? పాత బర్రెలు పనికి రావేమో. ప్రయత్నించి చూడండి. స్వల్పంగా ఆదాయం లేదోలేదు.

తుల : సోయిన మన్నూరు భగ్గా తెలిసికొంటారు. అయినా ప్రయోజన మేమున్నది. చేతకాదే మార్గంలేదు. అనుకొంటూనే ధనం యిచ్చుటకు యిస్తుటం కూడా జరుగుతుంది.

వృశ్చికం : వాహనయోగం మనుకూడే మార్గమున్నది. అయిన వారి సంబంధం చేయాలనే ప్రయత్నంలో నిమగ్నులు కాగలరు. సభాగౌరవం కొందరకు మనుకూడే మార్గమున్నది.

ధనుస్సు : వ్యాపారానుకూలత గలదినం. ఆర్థికంగా లాభమున్నది. క్రయ విక్రయం యానుకూలత, అధికారుల ఆదరణ, మిత్ర సహాయం చెప్పదగిన దినం.

మకరం : సుకరంగా పనులు జరుగుతాయి. ద్రవ్యాదాయం సంభవం. లక్ష్యంలో కార్యసాధనకు దినండి. అనుకూలత ప్రసిద్ధిపొందనున్నది.

కుంభం : దైవ కార్యాలు సంభవం. దూరదేశాన్నుండి వార్తలందుతాయి. అందరుగా ప్రయాణించువారు. మాటల్లో తగాదాలు రేగే అవకాశమున్నది. జాగ్రత్త.

మీనం : అనవసరంగా ఎంపా లిస్తుంచి కొందరు ప్రక్కన చేరుతారు. దూరి కొందరు స్నేహప్రియులుంటారు. ఎదో నుండి ఎలా లప్పుకుకోవాలో ప్రయత్నించండి. క్రీడారంగంలో కొందరకు, సాహిత్యరంగం కొందరకు అవకాశాలున్నాయి.

విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

అమెరికా నుంచి విషపూరితమయిన క్రిమిసంహారక మందుల ఎగుమతి

వాషింగ్టన్, మార్చి 18:

అమెరికాలో నిషేధించబడి లేదా పరిమితం చేయబడి దొంగచాటుగా విదేశాలకు రవాణా అవుతున్న క్రిమి సంహారక అవుషధాలు వ్యాధులకు, మరణాలకు కారణమవుతున్నాయని ఒక అధ్యయన పత్రంలో తెలుపబడింది

"విషవలయం అనే ఈ పత్రాన్ని ఆహారం—అభివృద్ధి విధాన నిర్ణయ సంస్థ ప్రచురించింది. ఇది పరిశోధనా సంస్థ. దీని కార్యస్థానం శాన్ ఫ్రాన్సిస్కోలో వున్నది. క్రిమిసంహారక మందులు వర్ధమాన దేశాల ప్రజలకు విషపూరిత ఆహారాన్నిస్తున్నాయి. అమెరికానుంచి దిగుమతి చేసుకునే ఆహారం విషపూరితమవుతున్నది. పైగా ఆ మందులను ఉత్పత్తి చేసే పరిశ్రమ సిబ్బంది ఆరోగ్యం దెబ్బతింటున్నది. ఈ మందుల ఎగుమతులు పరిమితం చేస్తూ జారీ అయిన ఉత్తర్వులపై మాజీ అధ్యక్షులు శ్రీ కార్టర్ పదవీ విరమణకు రెండు రోజులు ముందుగా సంతకం చేశారు. కాని క్రొత్త అధ్యక్షులు శ్రీ రీగన్ ఫిబ్రవరి 17న దానిని రద్దు చేశారు. ఈ మందుల ఎగుమతిని శ్రీ రీగన్ ప్రభుత్వం ప్రమాదంతో వుంచగలదన్న అంశం ఫలించలేదు. పేటెంటుతో అమెరికా సంబంధాలు చెడిపోవడానికి కూడా ఈ మందులు కారణమవుతున్నాయని అధ్యయన పత్రంలో విశదం చేయబడింది. ఈ పత్రం 20 ప్రభుత్వ ఏజన్సీలలో జరిపిన పరిశోధనలు, వాటి పత్రాల పరిశీలన ఫలితంగా రచించబడింది. విషపూరితమయిన ఈ మందులు అమెరికాలో కంటె 13 రెట్లు ఎక్కువగా వర్ధమాన దేశాలలో కనుగొనబడుతున్నాయని అందులో పేర్కొనబడింది. అదేవర్ధమాన దేశాలలో ఈ మందుల భారీ దిగుమతులు నిలిపివేయడం ఆపివేయాలని సూచించారు

ప్రపంచ జనాభా రెట్టింపు అయినా ఇంధన అవసరాలు తీర్చే వ్యూహం

వాషింగ్టన్, మార్చి 18:

రాబోయే యాభై సంవత్సరాలలో— ప్రపంచ జనాభా ఇప్పటికంటే రెట్టింపు అయి వస్తుటికీ—అన్ని దేశాలు సహకరించి కృషిచేసినట్లయితే, ఇంధన అవసరాలు తీర్చుకొనటానికి ఒక సమగ్రమైన వ్యూహాన్ని రూపొందించుకోవచ్చునని ఒక తాజా అంతర్జాతీయ పరిశీలనలో వెల్లడైంది.

తగినంత వ్యయం ప్రయోగించినట్లయితే గనిక అలాంటి అంతర్జాతీయ వ్యూహరచన సుసాధ్యం కాగలదని ఈ ప్రాజెక్టు డైరెక్టర్ వుల్ఫ్ హేషేల్ ఇక్కడ జరిగిన విలేకరుల గోష్ఠిలో చెప్పారు.

శ్రీ హేషేల్, వియన్నాలోని అప్లయిడ్ సిస్టమ్స్ యనాలిసిస్ అంతర్జాతీయ సంస్థ డిప్యూటీ డైరెక్టర్. ఏడు సంవత్సరాలపాటు జరిగిన ఈ బృహత్ పరిశీలన ఈ సంస్థ ఆధ్వర్యాన జరిగింది. ఈ పథకం పేరు "ఆధ్యంత ప్రపంచంలో ఇంధన వనరులు." సోవియట్ యూనియన్, అమెరికా సహా 20 దేశాలకు చెందిన 140 మంది శాస్త్రజ్ఞులు ఈ పరిశీలనా పథకంలో పాల్గొన్నారు.

నేటి చమురు, సహజవాయువు ఆధారంగా గల ఇంధన రంగంలో రాబోవు అర్ధశతాబ్దంలో క్రమానుగతమైన మార్పులు రాగలవని ఈ పరిశీలనా ఫలితాలు వెలువరుస్తున్నాయి. మొదట, నేటి పరిశుభ్రమైన చమురు, సహజ వాయువు ఇంధనాలస్థానే కాలక్రమేణా కూడిన ఆయిల్ షేల్, తారు, ఇసుక, బొగ్గు నుంచి కృత్రిమ ఇంధనాలవంటివి రంగంలోకి వస్తాయి. ఆతరువాత పరమాణు, సౌర ఇంధనాలు రంగంలో ప్రవేశించవచ్చు. ఈ పునరావృత్త ఇంధనాలు వచ్చే శతాబ్ది ఆఖరులో ప్రవేశపెట్టబడగల వనుకొంటున్నారు.

నేటి ధాతు ఇంధనాలనుంచి పునరావృతఇంధనాలకు నేరుగా పరివర్తన సాధించటం ఇప్పట్లో కుదరదని, ఈ పరిశీలన తెల్పుతున్నది. ఇంధన వినియోగం విషయాలలో ఎక్కడికక్కడ మార్పులు రావాలి. దేశాలలో సమాజాలలో, నగరాలలో, గ్రామాలలో, కుటుంబాలలో, మనుషుల మనస్తత్వాలలో క్రమేణా ఈ మార్పులు రావాలని ఈ పరిశీలన నిశ్చితం చేస్తోన్నది.

2030 వ సంవత్సరం నాటికి ప్రపంచ ఇంధన వనరులలో 60 శాతం ఇప్పటి చమురు, సహజవాయువు వంటి సాధారణ ఇంధనాలే ఉండగలవనీ, 30 శాతం అవసరాలను పరమాణు ఇంధనాల ద్వారా తీర్చుకొనటం జరుగుతుందనీ శ్రీ హేషేల్ చెప్పారు. తతిమ్మా పదిశాతం సౌర, బయోమాస్, వాయుశక్తి వంటివి తీర్చగల వన్నారాయన.

పరమాణు ఇంధనాలను అభివృద్ధి చేయాలంటే —ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్లను నిర్మించుకోవాలి. ఇవి అధిక స్థాయిలో శీఘ్ర బల్ ఇంధనాన్ని ఉత్పత్తి చేయగలవు. అయితే వచ్చే శతాబ్ది ఆఖరుదాకా ఈ ప్రక్రియ వాణిజ్య స్థాయిలో లాభదాయకం కాకపోవచ్చు.

ఇంధన సమస్యలలో ప్రధానమైనది ద్రవ ఇంధన సరఫరా సమస్య. ప్రపంచవ్యాప్తంగా రవాణా అవసరాలు పెరుగుతున్నాయి. గనుక ఈ సమస్య రాను రాను మరింత ప్రాధాన్యతను సంతరించుకొంటుంది.

కనుక, బొగ్గు తదితర ఆధారాలనుంచి తయారయ్యే ద్రవ ఇంధనాలకు ప్రాధాన్యత పెరుగుతుంది. ప్రపంచంలోని మొత్తం బొగ్గు వనరులలో 90 శాతం దాకా అమెరికా, సోవియట్ యూనియన్, చైనాలలో ఉన్నాయని ఈ పరిశీలన వెల్లడించింది. కాబట్టి భవిష్యత్తు ఇంధనరంగంలో ఈ దేశాలు ఇంకా ప్రధానభూమిక నిర్వహించవచ్చు.

శ్రీ ఏలారెడ్డి వేదనగరం పంచాయతీ సమితి ముఖ్య సేవిక శ్రీమతి యం. ఈశ్వరమ్మ అనంతపురం జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖాధికారిణిగా బదిలీ అయిన సందర్భంలో యం.వి. నగరు బ్లాక్ మహిళా మండలి సభ్యులు వీడ్కోలు చెప్పారు. కూర్చున్నవారు శ్రీమతి గెల్వి లక్ష్మీదేవమ్మ, శ్రీమతి ఎం. లక్ష్మీదేవమ్మ, శ్రీమతి బి లక్ష్మీదేవమ్మ, శ్రీమతి యం. ఈశ్వరమ్మ, శ్రీమతి కె. ర. సరస్వతమ్మ మహిళాసమాజ్ సమాఖ్య అధ్యక్షురాలు శ్రీమతి కె. సుబ్బరత్నమ్మ, శ్రీమతి పి పీరమ్మ అధ్యక్షురాలు శ్రీ శారదశ్రీనివాస మహిళామండలి శ్రీమతులు వరలక్ష్మమ్మ, ఆర్. శాంతమ్మ నిలబడినవారు సభ్యులు.

గ్రామీణ మహిళలకు స్వయం ఉపాధి: మంత్రి వెల్లడి

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాద్, మార్చి 18 :

గ్రామీణ మహిళలకు స్వయం ఉపాధి సౌకర్యాలు పెంపొందించేందుకు పెట్టేస్ పరమ్ కార్యక్రమాలు అమలు చేయాలని సంకల్పించినట్లు మహిళ, శిశు, సంక్షేమ శాఖామంత్రి శ్రీమతి ఎం. ఎస్. విజయలక్ష్మీదేవి మంగళవారం సాయంత్రం శాసనసభలో తెలియజేశారు.

తమశాఖ పద్దులపై జరిగిన చర్చకు శ్రీమతి విజయలక్ష్మి జవాబిస్తూ రూ.16 లక్షల ఖర్చుతో సమగ్ర శిశు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఇందువల్ల 17 వేలమంది బాలలు ప్రయోజనం పొందగలరని ఆమె అన్నారు. అభివృద్ధికుంటి బాలలకు పౌష్టికాహారం లభ్యమవుతున్నదని, ఉచితంగా పాలు లభ్యమవుతున్నాయని కూడా యోచిస్తున్నట్లు ఆమె తెల్పారు.

పౌష్టికాహార కార్యక్రమాన్ని భారీ గూడ్సురైలు డీకొన్న సంఘటనలో 35 మంది ఎత్తున చేపట్టనున్నట్లు శ్రీమతి విజయ చెప్పారు. మరో 100 మంది గాయపడ్డారు. మహిళా సంక్షేమం సడ్డారు.

కోసమే మహిళా సంఘాల సమాఖ్యను ఏర్పాటు చేసినట్లు ఆమె వివరించారు.

మహిళలపై అత్యాచారాలు గురించి శ్రీమతి విజయలక్ష్మి ప్రస్తావించి, మహిళలు అత్మరక్షణ పాటించేందుకు, రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో వారికి శిక్షణ ఇచ్చే కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెల్పారు. మహిళ ఆర్థిక సహాయసంస్థ కార్యక్రమాలను ఆమె వివరించారు.

అనంతరం మహిళ, శిశు సంక్షేమ పద్దులను సభవారు ఆమోదించారు.

రైళ్లు ఢీ కొని 35 మంది మృతి

బిహార్, మార్చి 18:

ఆర్క్సిపా ప్రాంతంలో పాసింజరు రైలు, గూడ్సురైలు ఢీకొన్న సంఘటనలో 35 మంది ఎత్తున చేపట్టనున్నట్లు శ్రీమతి విజయ చనిపోయారు. మరో 100 మంది గాయపడ్డారు. మహిళా సంక్షేమం సడ్డారు.

'లిడ్‌కాప్' వ్యాపారం రెట్టింపు: నష్టం సగం తగ్గుదల

హైదరాబాద్, మార్చి 18:

రాష్ట్ర పర్మ పరిశ్రమాభివృద్ధి సంస్థ (లిడ్‌కాప్) గత ఏడాది మార్చి 9 లక్షలరూపాయల నష్టాన్ని భర్తీ చేసుకుని సుమారు కోటి రూపాయల మేరకు వ్యాపారం సాధించగలిగిందని ఈ సంస్థ చైర్మన్ శ్రీ సి. నారాయణ, మేనేజింగ్ డైరక్టరీ శ్రీ బి. హరినారాయణ పేర్కొన్నట్లు తెలియ జేశారు.

సంస్థ ఉత్పత్తి చేస్తున్న వస్తువుల అమ్మకం రెట్టింపయిందని, నష్టం మాత్రం 19 లక్షల రూపాయల నుంచి 10 లక్షల రూపాయలకు తగ్గిందని వారు విలేకరుల సమావేశంలో చెప్పారు.

సంస్థ సిబ్బందికి బోనస్, వేతనాల పెంచిన వంటి ఖర్చుల కారణంగా మిగిలిన నష్టాన్ని ఈ ఏడాదికి భర్తీ చేయలేకపోయారు.

ఈ సంస్థకు అనుబంధంగా ఉన్న తోళ్ల ఉత్పత్తి కేంద్రం ఈ ఏడాది అరు లక్షల రూపాయల మేరకు లాభం ఆర్జించింది.

ఈ సంస్థ ఉత్పత్తులలను ఎక్కువగా కొనుగోలు చేస్తున్నవి పారిశ్రామిక సంస్థలే. అవి సుమారు 150 దాకా ఉంటాయి. ఈ సంస్థ ఉత్పత్తి చేస్తున్న పాదరక్షల ఎల్లా సంస్థకు వస్తున్న ఆదాయం ఐదు లక్షల రూపాయలు మాత్రమే.

సేవింగ్స్ పై లిడ్‌కాప్ సంస్థకు తెలిసిన పాదరక్షల ఐడ్డీ పెట్టుకుని వారి దగ్గర నుంచి వసూలు చేసే మునిసిపల్ పన్నును ఈ ఏడాది నుంచి రద్దు చేసినట్లు శ్రీ హరినారాయణ చెప్పారు. ఈ విధమైన ఐడ్డీ దుకాణాలు రాష్ట్రవ్యాప్తంగా 160 ఉన్నాయి.

సంస్థ పాదరక్షల వ్యాపార కేంద్రాలు ప్రస్తుతం అనంతపూర్, ఆదిలాబాద్, విజయవాడ, హైదరాబాద్‌లో ఉన్నాయి. ఈ ఏడాది కరీంనగర్, విశాఖపట్నంలో కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు.

తోళ్ల విజ్ఞానంపై శిక్షణ నివ్వడానికి నగరంలో ఒక సంస్థ ఏర్పాటు చేస్తున్నారు. బడ్జెటు మంజూరయింది. స్థల సేకరణ కూడా జరిగింది. ఈ సంస్థలో డిప్లొమా కోర్సులో శిక్షణ నిస్తారు.

చిన్నతరహా తోళ్ల పరిశ్రమలకు ఇన్పుట్ రుణాలలో ఒక శాతం కూడా వసూలు కావడంలేదని శ్రీ హరినారాయణ చెప్పారు.

ఈ సంస్థలో లక్షలాది రూపాయల విలువల దుర్వినియోగం జరిగిందనే నందే పోలు వ్యాపించాయని అంటూ, ఈ ఆరోపణలు నిరాధారమని శ్రీ హరినారాయణ ఖండించారు.

ఈ సంస్థలో కేవలం 7.5 లక్షల రూపాయలు మాత్రమే దుర్వినియోగం జరిగాయని అయన చెప్పారు. [హి. స.]

పెండ్లిముందు, తర్వాత నరమాలబలహీనత శీఘ్రస్కలనము అధికస్పష్టదోషము శుక్రనష్టము(బిడ్డ సుఖమవాదులను) ఉత్తమ చికిత్స



భారత ప్రఖ్యాత సెక్స్ స్పెషలిస్ట్ Dr. RAI (GOVT. REGD) సమయము: ఉ.9.00 నుండి 1.00 వరకు సా. 4 నుండి రా. 8.30 వరకు ఆదివారం సెలవు లేదు. రాయ్ మెడికల్ హాల్ ఆల్వంకార్ టాకీసు ఎదుట (ESTD.1939) విజయవాడ-3. ఫోన్: 74558

నైవేలిలిగ్నైట్ కార్పొరేషన్ లి. (భారత ప్రభుత్వ యాజమాన్య సంస్థ) నైవేలి-607801. తమిళనాడు.

టెండరు నోటీసు

నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్ పరియాలో ఈక్రింద పనుల నిర్వహణకొరకు టెండరు నెంబరును మరియు గడువు తేదీని స్పష్టంగా వ్రాసిన సీల్డు టెండర్లను డూప్లికేట్‌లో చీఫ్ ఇంజినీర్ ఎలక్ట్రికల్/జనరల్, నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్ లిమిటెడ్ వారి ఆఫీసు, నైవేలి—607801 వారికి తేది 21—4—1981 మ. 1.00 గంటవరకు స్వీకరించి అదేరోజు టెండరు షెడ్యూలును చీఫ్ ఇంజినీర్ ఎలక్ట్రికల్/జనరల్, సి.టి.ఒ. బిల్డింగ్, బ్లాక్—1, నైవేలి—607801 వారి ఆఫీసుముందు నమోదు లేక మనిలర్డరుద్వారా లేక క్రాస్ చేయని పోస్టల్ ఆర్డరుద్వారా చెల్లించి టెండరు డాక్యుమెంట్‌లను పొందవచ్చును.

టెండరు నెంబరు : CE/Elec Genl/TM(G)/3/1980-81.

పని వివరము : నైవేలి సెంట్రల్ వర్క్‌షాపుల వద్ద ఇండక్షన్ వర్నేస్‌కు విద్యుత్‌ను సరఫరా చేయుట మరియు V మరియు VI బేస్ వద్ద ప్రస్తుతమున్న విభాగాలలో తిరిగి వైరింగ్ చేయుట.

ధరావతు : రు.40,000(నలభయివేలరూపాయలుమాత్రం)

టెండరు డాక్యుమెంటు ఖరీదు : రు. 150 (నూట ఏభయి రూపాయలుమాత్రం)

టెండరు తెరతు తేది, సమయము, స్థలము : 21—4—1981 సా.3.00 గంటలు. చీఫ్ఇంజినీర్ ఎలక్ట్రికల్/జనరల్ సి.టి.ఒ.బిల్డింగ్స్, బ్లాక్—1, నైవేలి—607801 వారి ఆఫీసులో.

పూర్తిచేయుకాలము : టెండరు ఆంగీకరించిన తేదీనుండి 6 (ఆరు) నెలలు.

చీఫ్ ఇంజినీర్ ఎలక్ట్రికల్ / జనరల్.

పుష్కలమైన వంటలకు నైవేలి యూరియా. గృహములలోనూ, పరిశ్రమలలోనూ తక్కువ యిందనం లీకో.

TAMIL NADU RAFFLE
43rd DRAW RESULTS
DATE: 10-3-81
PLACE: NEHRU STADIUM MADRAS-3

డేంకు మరియు బహుమతులు	"GB" సీరీస్	"GC" సీరీస్	"GD" సీరీస్
రెండు మొదటి బహుమతులు. రూ. 50,000 ఒక్కొక్కటి.	146967 254342 ఈరోడ్, మధురై.	230372 442612 మద్రాసు. పెరవాలు.	079387 813651 తంజావూర్. తిరుత్తని
వాలుగు కన్సోలేషన్ బహుమతులు రూ. 1,000 ఒక్కొక్కటి.	146965 254341 146968 254343	230371 442611 230373 442613	079386 313650 079388 813652
మూడు రెండు బహుమతులు : రు. 10,000 ఒక్కొక్కటి.	109827 424412 మధురై. మద్రాసు. 850727 తిరువాయూరు	005789 481457 విరూద్‌నగర్ సిర్కాళి 524034 కట్టుమన్నార్‌కోయిల్	136068 315010 నవ్‌నీలం అర్కోణం. 407405 రాజపురం.
ఆరు కన్సోలేషన్ బహుమతులు : రూ. 500 ఒక్కొక్కటి.	109826 109828 424411 424413 850726 850728	005788 005790 481456 481458 524033 524035	136067 136069 315009 315011 407404 407406
అయిదు మూడవ బహుమతులు: రూ. 5000 ఒక్కొక్కటి	284647 548166 892237 913637 979456 — —	238418 296790 670364 710115 950447 — —	120296 279865 493109 538395 558924 — —
10 కన్సోలేషన్ బహుమతులు: రూ. 300 ఒక్కొక్కటి	284646 284648 548165 548167 892236 892238 913636 913638 979455 979457	238417 238419 296789 296791 670363 670365 710114 710116 950446 950448	120295 120297 279864 279866 493108 493110 538394 538396 558923 558925
ఇరువది ఐదు వాలుగవ బహుమతులు. రూ. 1,000 ఒక్కొక్కటి	037755 064261 077689 112739 198450 223529 265829 345530 367649 412398 430541 432114 483729 638830 678956 695234 703481 704962 774486 793630 809247 846615 874165 897921 906172	004530 008203 029375 062514 097256 109825 155835 193509 227281 242764 243780 341903 394452 450895 458358 484512 583816 662414 710956 717469 732702 798743 858989 903725 955311	003448 023478 038460 038791 125939 146068 167920 208564 242972 304514 305818 364738 389440 398459 430849 554576 560320 652937 666955 691568 697522 719336 736510 744927 833550
పన్నెండు అయిదవ బహుమతులు: రూ. 500 ఒక్కొక్కటి. [ఈ క్రింది 5 అంకెలతో అంతమయ్యే నెంబరు]	18383 22217 26559 34051 35014 49770 53472 90211 87638 93707	02766 16388 43455 46123 50874 62706 70261 76691 98436 99408	01059 18366 25486 26539 36912 58253 64811 74499 74710 83183
అయిదువందలు అరవ బహుమతులు రూ.100—ఒక్కొక్కటి [ఈ క్రింది నాలుగు అంకెలతో అంతమయ్యే నెంబరు]	0820 1676 2599 3604 4232	2532 3759 3918 8496 8915	0585 4780 7328 7956 9362
రెండవేల ఏడు బహుమతులు. రూ. 50 ఒక్కొక్కటి. [ఈ క్రింది మూడు అంకెలతో అంతమయ్యే నెంబరు]	541 879	331 589	117 717

బహుమతి మొత్తం క్లెయిము చేయు ప్రదేశము

రూ. 10,000 అంతకు పై మొత్తములు [అనగా మొదటి, రెండవ బహుమతులు]

బహుమతి గెలుపొందిన టికెట్లు తీసుకుంటే స్థలములు
1. తమిళనాడు రాష్ట్రంలోని అన్ని జిల్లాలు [అయా జిల్లాల్లో పెషకీలు. [మద్రాసు నిజమే.]
2. మద్రాసు సిటీ.
3. ఇతర రాష్ట్రములు :

బహుమతి మొత్తం క్లెయిము చేయవలసింది
పేయింగ్ & కౌంట్స్ ఆఫీసరు, [తమ్ము] మద్రాసు—5
డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ తమిళనాడు లాటరీస్ గవర్నమెంట్ ఎస్టేట్, మద్రాసు—5.

మిగతావి, బాల్గవ, ఐదవ, ఆరవ, మరియు సీరీబహుమతులు [అనగా 10,000 లకు లోపు బహుమతులు] రు. 500లు అంతకులోపు బహుమతులు.
తమిళనాడు రాష్ట్రంలోని సీరీస్ పెషకీలు—పెషకీలు కైవసం చేసుకోవలసినవారు
లేదా గుర్తించిన ఐదవ తమిళనాడు లాటరీ ఏజెంటు.

గమనిక— వార్తాపత్రికలలో పటాల ప్రకటనలలో అచ్చుతప్పులకు ఈ డైరెక్టరేట్ బాధ్యత వహించదు. విజేతలు తమ వెంబర్లను తమిళనాడు ప్రభుత్వ గజెట్‌లో పరిశీలించుకోవలెను. దీనిని సేల్స్ ఆఫీసర్, గవర్నమెంట్ పబ్లిసిటీ డిపో, నెం.817, అన్నాశాలై, మద్రాసు—600002. నందు పొందవచ్చును. పబ్ పెషకీలు ప్రభుత్వ గజెట్ అందిన 10 రోజుల తర్వాత బహుమతి మొత్తము పంపబడును అరుగును.

క్లెయిములు స్వీకరణకు ఆఖరు తేది 8-6-81 (డ్రా తేది నుండి 90 రోజులు)

తదుపరి డా: తమిళ కొత్త సంవత్సరం ప్రత్యేక బంపర్ డ్రా — డ్రా తేది 22-4-81
విడుదల చేయనున్న రాఫిల్ టిక్కెట్లు మొత్తం సీరీస్ సంఖ్య
అమ్మకానికి టిక్కెట్లు విడుదల తేది
అరు సీరీస్‌లు
GE, GF, GG : 10-3-81
GH, GI, GJ : 24-3-81
ప్రత్యేక మొదటి బహుమతి : రు. 10 లక్షలు. 3 ప్రత్యేక రెండవ బహుమతులు. రు. 1 లక్ష. మరియు ఆకర్షణీయమైన అనేక బహుమతులు. టిక్కెట్ ఖరీదు రు. 2/—
డైరెక్టర్ ఆఫ్ తమిళనాడు లాటరీ, మద్రాసు—600 002.

పావురా జిల్లాలో పట్ట పగలు బాంకు నుంచి 5 లక్షలు దోపిడి

కలకత్తా, మార్చి 18 :

పావురా జిల్లా మరిపంటి ఘర్‌లో సోమవారం పట్టపగలు ఒక ప్రైవేటు బాంకునుంచి ముగ్గురు బందిపోట్లు పెద్ద మొత్తంలో లాక్కొని దోచేశారు. జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ ఆర్. కె. ప్రసన్నన్ ఈ సంగతి తెలియ జేశారు.

సెంట్ ఇండియన్ బాంక్ ఏని గంటలు మూగిసిన కొద్దిసేపటికి ఈ దోపిడీ జరిగిందని, దోచేసిన మొత్తం 3 నుంచి 5 లక్షల దాకా ఉండ వచ్చునని ఆయన అన్నారు.

బాంకు డర్వాన్ బయటనుంచి పాలు తీసుకుని లోనికి వస్తుండగా ఇద్దరు బందిపోట్లు ప్రక్కదారినుంచి బాంకులోకి బలవంతంగా జొరబడ్డారనీ, 2 గంటలు కాగానే బాంకు మెయిన్ గేట్ మూసేయగా మూడవ బందిపోటు బయట కాపలాగా నిలబడ్డాడని శ్రీ ప్రసన్నన్ చెప్పారు.

లోపలికి బలవంతంగా జొరబడ్డ బందిపోట్లు చేతిలో తీసుకుంటున్న బాంకు ఉద్యోగులను లుపాకులు చూపి భయపెట్టమాట్లాడకుండా చేశారని, వారందర్నీ ఒకగదిలో బంధించి దొరికినంత వరకు డబ్బు తీసుకుని పారిపోయారని అన్నారు. వారి కోసం గాలింపు సాగుతోందని, బాంకు, పోలీసు అధికారులు ఎంత డబ్బు పోయిందో అంచనా వేస్తున్నారన్నారు.

బందిపోట్లు ఏది ఏదిచేసు నిమిషాలలో తమ పనిని ముగించుకుని ఎలా యజమైనారని పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ సత్యవ్రత బసు అన్నారు. బందిపోట్లు ఎవరన్నది గుర్తించడమైందనీ, 24 పరగణాలు, హావ్రా, హుగ్లీ జిల్లా పోలీసులకు కూడా హెచ్చరించామన్నారు. వత్తిడాల్లు పోర్ వరశోధక విభాగం వారు వారికోసం గాలిస్తున్నారు.

భార్యను కొడవలితో నరికి చంపిన సైనికుడు

సరయూపల్లి (అజామ్‌గఢ్), మార్చి 18:

హుమ్మాయాబాద్ గోహనా పోలీసుస్టేషన్ పరిధిలోకి వచ్చే బారీపూర్ గ్రామంలో ఒక సైనికుడు తన భార్యను కొడవలితో నిర్దయగా హత్యచేసిన సమాచారం ఇక్కడ తెలిసింది.

సైనికుడికి అతని భార్యకు, మధ్య ఏనాడూ సయోధ్య లేదు. నిరంతరంకొట్లాటలలో, పోట్లాటలతో ఆ కాపురం ఇరుగు పొరుగులకు టికెట్‌లేని సినిమాలా సాగుతుండేది.

ఈ సంవత్సరం సెలవల్లో ఆ సైనికుడు గ్రామానికి రాగా అతని భార్య పంచాయితీ పెట్టించడానికి తనపైన అందుపులందలేని పిలిపించింది.

రెండు పక్షాల మధ్య సంభాషణలు జరుగుతుండగా, భార్య తనపైన చేస్తున్న అబద్ధపు ఆరోపణలు భరించలేక క్రోధావేశాలతో ఆ సైనికుడు ఎదురుగా ఉన్న కొడవలితో భార్యను ఖండలు ఖండలుగా నరికి వేశాడు.

పోలీసులు హంతకుడిని అరెస్టుచేసి కేసు దర్యాప్తు చేస్తున్నారు. [హి. స.]

బోటు ప్రమాదం: 20 మంది మునక

జయపూర్, [ఒరిస్సా] మార్చి 18:

చిత్రకొండపల్లి పీఠేరు రిజర్వాయరులో బోటు తలక్రిందులై గత ఆదివారంనాడు 20 మంది మునిగిపోయారు. ఈ వార్త ఆలస్యంగా మంగళవారం ఇక్కడ తెలిసింది. మునిగిపోయిన వారిలో చాలామంది స్త్రీలే.

సోమవారం వరకూ అగ్నిమాపక దళం వారు 5 శవాలను బయటికి తీశారు. ఇతరులకోసం ఇంకా వెదుకుతున్నారు.

25 మందితో వెడుతున్న బోటు రిజర్వాయరు మధ్యలో ఉండగా మధ్యాహ్నం సుడులలో అకస్మాత్తుగా చిక్కుకుని తలక్రిందులు కాగా ఈ ప్రమాదం సంభవించినట్లు ఇక్కడికి అందిన వార్తలు తెలియ చేస్తున్నాయి. బోటులో ఆ సమయంలో 50 మంది ఉన్నట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు.

బందిపోట్ల నిర్మూలన: మధ్యప్రదేశ్ రాజస్థాన్‌ల నిర్ణయం

జైపూర్, మార్చి 18:

బందిపోట్ల బెడద నిర్మూలించడానికి మరింత సమర్థంగా చర్య తీసుకోవాలని మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లు నిర్ణయించాయి. ముఖ్యమంత్రులు శ్రీ జ్ఞానీ జైల్‌సింగ్ శ్రీ అర్జున్‌సింగ్ సోమవారం రాత్రి జరిపిన చర్చలలో ఈ నిర్ణయానికి వచ్చారు.

బందిపోటు దొంగలు ఒక రాష్ట్రంలో కార్యకలాపాలు జరిపి పొరుగున గల రాష్ట్రంలోకి పారిపోవడం గురించి చర్చించారు. సరిహద్దులలో పోలీసు చౌకీల ఏర్పాటు కూడా వచ్చింది.

మార్గదర్శి దానికొక మార్గం చూపిస్తుంది.

భవిష్యత్తులో భద్రతకోసం వర్తమాన కాలంలోనే అన్ని ఏర్పాట్లూ చేసుకోవాలి. అత్యంత తేలికగా లాభసాటిగా పొదుపు చేసే విధానం మార్గదర్శి చూపిస్తుంది.

మార్గదర్శి అందించే రకరకాల చిట్ పథకాల్లో మీకు నచ్చినదాన్ని ఎన్నుకోండి. మీరు పొదుపు చేసే డబ్బు దివెండ్లు సంపాదిస్తూ నిర్ణీతకాలం వరకూ హెచ్చుతూ ఉండడం గమనించండి. ఊహించని అవసరం ఏదయినా హఠాత్తుగా వచ్చినా ఆ మొత్తం మీ అందు బాటులోనే ఉంటుంది. దివెండ్లు మీనవో వెలసరి వాయిదాల్లో మొత్తం చెల్లించే అవకాశం ఉండనే ఉన్నది.

మార్గదర్శి
చిట్ ఫండ్ ప్రైవేటు లిమిటెడ్
మార్గదర్శి టవర్స్ ఎంక్ సెంటర్ హైదరాబాద్ 500 001
డబ్బు కోసమేనా మీ చింత - మార్గదర్శి ఉన్నది మీ చెంత
శాఖలు
●బషీర్ బాగ్, హైదరాబాద్ ●లక్డీకాపూల్, హైదరాబాద్ ●చిక్కడపల్లి, హైదరాబాద్ ●జూబిలీ హిల్స్, హైదరాబాద్ ●సంగారెడ్డి, సికింద్రాబాద్ ●బీహెచ్ రోడ్, విజయవాడ ●గుంటూరు రోడ్, విజయవాడ ●మెయిన్ రోడ్, గుంటూరు ●మెయిన్ రోడ్, కాకినాడ ●ఇన్నీసుపేట, రాజమండ్రి ●మెయిన్ రోడ్, కర్నూలు ●మెయిన్ రోడ్, విశాఖపట్నం ●జె. పి. ఎన్. రోడ్, వరంగల్
KIRON MCF/8102

మైనారిటీలకు ఒకే కమిషన్: కేంద్రం పరిశీలన

న్యూఢిల్లీ, మార్చి 18:

మత, భాషా అల్పసంఖ్యాకవర్గాల సమస్యల పరిశీలనకు వేర్వేరుగా గాక ఒకే కమిషన్‌ను నియమించే విషయం ప్రభుత్వ పరిశీలనలో వున్నదని హోంమంత్రి శ్రీ జైల్‌సింగ్ లోక్‌సభలో చెప్పారు.

మైనారిటీ కమిషన్‌కు చట్టబద్ధమైన హోదా కల్పించడంలో జాప్యంపై హోం మంత్రి సభలో వివరణ ఇచ్చారు.

సాధ్యమైనంత త్వరలో ఈ అంశం నిర్ణయమవుతుందని హోంశాఖ సహాయ మంత్రి శ్రీ యోగేంద్ర మకవానా జనతా సభ్యుడు శ్రీ దండవతేకు బదులు ఇచ్చారు.

ఎప్పటిలోగా నిర్ణయం తీసుకుంటారనే నిర్దిష్టంగా చెప్పలేనని, అయితే కాంగ్రెస్ (ఐ) తన ఎన్నికల ప్రణాళికలో తమదైన వాగ్దానం చేసిందని, ఆ ప్రణాళికలో చేసిన వాగ్దానాలన్నీ అయిదేళ్లలో అమలు చేస్తామని శ్రీ మకవానా అన్నారు.

1200 కోట్ల మేరకు భాయిలాపడిన పరిశ్రమల బాకీ

న్యూఢిల్లీ, మార్చి 18:

దేశంలో భాయిలా పడిన సుమారు 350 పరిశ్రమల విభాగాలు జాతీయ బ్యాంకులకు 1200 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉంది.

భారతీయ రిజర్వు బ్యాంకు నివేదిక ప్రకారం 1979 చివరనాటికి ప్రభుత్వ రంగం నుండి రుణాలు తీసుకున్న 350 పైగా పారిశ్రామిక విభాగాలు భాయిలా పడిన కారణంగా రుణాలు చెల్లించలేక పోయాయి.

రాజధానిలో రంగస్థల నిర్మాణానికి రు. 5 లక్షలు

ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాదు, మార్చి 18:

రాజధానిలో నీలంలేని చోట్ల రంగస్థల నిర్మాణానికి రు. 5 లక్షలు కేటాయిస్తున్నట్లు సాంస్కృతిక వ్యవహారాలమంత్రి శ్రీ భట్టం శ్రీరామమూర్తి ప్రకటించారు.

చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయగాన సభ హాలులో 'శాసనసభ సాంస్కృతికమండలి ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా శాసనసభ సభాపతి శ్రీ కోన ప్రభాకరరావు గౌరవార్థం ఏర్పాటుచేసిన సన్మాన సభలో ముఖ్య అతిథిగా శ్రీ భట్టం పాల్గొన్నారు. వేదికపై శ్రీయుతులు భట్టం, మంత్రి సి. జగన్నాథరావు, కోన ప్రభాకరరావు, సి. నారాయణ రెడ్డి, కాసు బ్రహ్మానందరావు, డి. ఎస్. ఎస్. మూర్తి, ఆసీనులయ్యారు, శ్రీ జగన్నాథరావు అధ్యక్షత వహించారు. ప్రారంభంలో యువ కళాకారుడు శివప్రసాద్ తన బృందంతో సభికులను ఎంతో మెప్పించాడు. కళాకారుని ప్రతిభను పేర్కొనుచు పార్లమెంటు సభ్యులు వారిని అభినందించారు.

మంత్రి శ్రీ భట్టం ప్రసంగిస్తూ శ్రీ ప్రభాకరరావు స్పీకరే అయినా మాట్లాడరని అన్నారు. శాసనసభలోను, కోర్టులోను కూడా ఆయన విజయం సాధించారని అన్నారు. ఏకగ్రీవంగా సభాపతియ్యారని ప్రశంసించారు. శివప్రసాద్ ఈలవాటు తమను ఆశ్చర్య చకితులను చేయటంలో త్వరలో జరుగనున్న. ఉగాది కార్యక్రమంలోను మరోసారి జరిగే తెలుగు మహాసభలలోను అతనికి అవకాశం కల్పిస్తానని చెప్పారు. తాము ఏర్పాటు చేయుచే ప్రతి కార్యక్రమంలో ఈ కళాకారుడు పాల్గొనేలాగున సూచించారు. ఇలాంటిగానం దేశంలోనేది పథమం కావచ్చున్నారు. శ్రీ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ 'ట్రోహ'లో రొమాంటిక్ విలన్‌గా మంగళసూత్రంలో హీరోగా శ్రీ ప్రభాకరరావు నటనాచాతుర్యం తమకు గుర్తున్నదన్నారు. శివప్రసాద్ తబలాపాటను మెచ్చుకుంటూ ఇది వాయుగానం అనిపిస్తుందన్నారు. పెదవుల మధ్యనుంచి బయటకు వచ్చిన గాలిమధుర సంగీతమయిందన్నారు. శ్రీ ప్రభాకరరావు మాట్లాడుతూ నగరంలో రంగస్థలం నిర్మాణావశ్యకత ప్రస్తావించారు. తమకు జరిగిన సన్మానానికి కృతజ్ఞత తెలిపారు.

మంత్రిపటనం జరుగుతుండగా వాద్యపర కళాకారుల వాయిద్యాలు మ్రోగుతుండగా శ్రీ ప్రభాకరరావుకు శ్రీ భట్టం శాలువ కప్పి సన్మాన పత్రం సమర్పించారు. చెక్కు సంస్థలు పూలమాలలతో ముంచెత్తాయి. శ్రీ కళానుబ్రహ్మ శ్రీ డి. ఎస్. ఎస్. మూర్తి సభాధ్యక్షులు శ్రీ జగన్నాథరావు ప్రసంగిస్తూ యువదశలోనే స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న దేశ భక్తుడుగా, కళాకారుడుగా సినీ దర్శకుడుగా, నిర్మాతగా, క్రీడాకారుడుగా కళాసంస్థల పోషకుడుగా శ్రీ కోన ప్రభాకరరావు ప్రతిభ సంపత్తికి ప్రశంసలు పలికారు. చి. శివప్రసాద్ సందిన సమర్పణ చేశారు.

వివాహాలు

హైదరాబాద్, మార్చి 18:

"సిటీనాన్స్" పత్రికా సంపాదకులు శ్రీ అలీద్ అలీఖాన్ కుమార్తె సైదా యాస్మీన్ ఫరీహాకు, శాసనమండలి చైర్మన్ సయ్యద్ ముస్తఫా కుమారుడు సయ్యద్ జఫైర్‌షాతో ఎన్నికయిన గ్రౌండ్స్‌లో 16వ తేదీ సాయంకాలం 6—45 గంటలకు వివాహం జరిగింది. నుముహూర్తానికి ముఖ్య మంత్రి శ్రీ టి. అంజయ్య, ఇతర మంత్రి వర్గ సభ్యులు, అధికారులు, అనధికారులు హాజరైనారు.

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాదు, మార్చి 18:

హైదరాబాదు మార్కెట్‌లో ధరలు ఈవిధంగా ఉన్నాయి —

బియ్యం క్వింటాలు:		
సాంబలు [క్వింటా] 1వరకం	రు.	240.00
సాదా 1వ రకం	రు.	315.00
జొన్నలు—		
పచ్చి	రు.	130.00
తెల్లని	రు	188.00
మొక్కజొన్న	రు	128.00
రాగులు	రు	130.00
పల్లీలు	రు	120.00
గోధుమలు బస్తా	రు	225.00
పత్తి	రు	185.00
తూలు	రు	355.00
ఆముదాలు	రు	276.00
మామిడిపప్పులు పెట్టె రకం	రు.	285.00
ధనియాలు	రు.	550.00
చింతపండు	రు.	520.00
మిర్చి [మేలురకం]	రు.	800.00
కూరగాయలు 10కిలోలవి		
దూరాలనుండి:—		
అలుగడ్డలు	రు.	11.00
టమాటాలు	రు	4.00
బెండకాయలు	రు	10.00
వంకాయలు	రు	10.00
పచ్చిమిర్చి	రు	18.00
కందులు	రు.	275.00
ఉలవలు	రు	180 00
బనాన [పచ్చటి] గెం	రు.	19.00
మోసంబి [పండ్ల]	రు.	36.00
యాపిల్ మహాంబ రకం	రు.	85.00
రాయల్ డెలిషియస్	రు.	145.00
ద్రాక్ష అన్నాబ్‌సాహి కిలో	రు	5.00
కుంకుడు తొవి (బెడు) కిలో	రు.	6.50

రహస్యపత్రం వెల్లడి: మరొక వ్యక్తి అరెస్టు

న్యూఢిల్లీ, మార్చి 18:

దేశంలో రెండు అమ్మోనియా కర్మాగారాలు నెలకొల్పడానికి సంబంధించిన రహస్య పత్రాలు వెల్లడయిన కేసులు రక్షణశాఖ మాజీ కార్యదర్శి కుమారుడు శ్రీ వాసుచంద్ సేదీను సి. బి. ఐ అరెస్టు చేసింది.

శ్రీ సేదీ ఒక ప్రైవేట్ పారిశ్రామిక కన్సల్టెన్సీ బ్యూరోలో సీనియర్ ఎగ్జిక్యూటివ్‌గా పని చేస్తున్నారు.

మహారాష్ట్రలోని థాల్, గుజరాత్‌లోని హజీరాలవద్ద అమ్మోనియా కర్మాగారాలు నెలకొల్పడానికి సంబంధించిన కాంట్రాక్టుల కోసం అమెరికా, జపాన్, బ్రిటన్‌కు చెందిన సంస్థలు ప్రయత్నించాయి. అమెరికన్ కంపెనీకి ప్రభుత్వ రహస్య పత్రాల్లో వివరాలు ముందుగా తెలిసాయి.

ఈ కేసులో ఇప్పటికే అయిదుగురిని అరెస్టు చేశారు. వారిలో ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగులు.

నక్సలైటు అరెస్టు

హైదరాబాదు, మార్చి 18:

సి.పి.ఐ.(ఎం.ఎల్. రత్నయ్య దళానికి చెందిన బత్తుల అర్జయ్య అనే కార్యకర్తను పోలీసులు అరెస్టు చేశారు. కరీంనగర్ జిల్లాలో జరిగిన రెండు హత్యలకు, దొంగతనానికి, ఆదిలాబాదు జిల్లాలో జరిగిన ఒక హత్యతోను ఇతనికి సంబంధం ఉంది.

అనంతపురం జిల్లా ఉపకండ తాలూకా రేషన్ బ్యాంకు మంజూరు చేసిన బుణాల లాటరీలో శ్రీ వి. రామచంద్ర, బంకులోని ఆమిదాల గ్రామములో ఇటీవల జరిగిన ఉపకండ శాసనసభ్యులు శ్రీ మేనేజరు శ్రీ బుజార్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ హాజరై వర్గాల వారికి మిగులు భూమి పట్టాలు అందజేస్తున్న దృశ్యము. శ్రీ పరాంజనేయులు, మంగమ్మ శ్రీ పుల్లిలను, దర్శి పనివారికి ఆమిదాల కాల్పి ఇండులో బి. డి. ఓ. శ్రీ బి. గోవిందప్ప, కార్యాన రెడ్డి చిత్రంలో వున్నారు.

అనంతపురంలో మంచినీటికి కటకట

అనంతపురం మార్చి 18: వచ్చే ఎండాకాలం చాల ఉధృతంగా ఉండే అనంతపురంలో గత 5 సం.లుగా వర్షాభావమువల్ల నీరు అంతర్గతంగా అదృశ్యమై పోతున్నది. కాని జనాభా మాత్రము పెరుగుతూ ఉంది.

ధనవంతులు "రిగ్గులు" వేసుకోవడం వల్ల బావులలో నీరు ఇంకిపోయిందని ప్రముఖ మహిళా సంక్షేమ కార్యకర్త శ్రీమతి వసుంధరా శ్రీనివాసన్ అన్నారు.

దీనికి తోడు విద్యుత్ సరఫరాలో ఆటంకంవల్ల నీరు మునిసిపల్ బావుల నుండి పోవడం పేడ్ట్యాంకులకు సరిగా పంపుకోవడంలేదు. దీనివల్ల మరింత యమయాతనగా ఉంది. పురపాలక సంఘ నీరు పట్టణములోని మూడు సరఫరా బావులవద్ద [రాష్ట్రపతి, తడకపేరు, రాజకాలనీ] "జనరేటర్ల"నైనా ఏర్పాటు చేస్తే, నీరు ఆటంకము లేకుండా సరఫరా అయేలవకాశం వుంది. ఇంతేకాదు, పట్టణంలో పలుచోట్ల పైపులు డెబ తిని, నీరువృధాగాపోతోంది. దీనిని ఎప్పటికప్పుడు సరిపెట్టటం ఇప్పటి పరిస్థితిలో చాల అవసరం.

లలిత కళల సభకు ప్రిన్సిపాల్ శ్రీ పి. రాజచంద్రరావు అధ్యక్షత వహించిరి. డా. ఎం. మెంబరు —మద్రాసు] బహుమతులను ప్రదానము చేశారు.

కళాశాల స్థాపనకు కమిటీ

పుడుకోట, మార్చి 18

పుడుకోట తాలూకాకు చెందిన పెద్దలు పుడుకోట ప్రభుత్వ జూనియర్ కళాశాల తాలూకా తహశీల్దారు శ్రీ ఎ. మాధవరావు అధ్యక్షతన సమావేశమై డిగ్రీ కళాశాల స్థాపనపై చర్చించారు. కళాశాల [డిగ్రీ] ప్రారంభానికి కావలసిన రూ. రెండు లక్షలు సేకరించడానికి యుత్సాహవంతులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని శ్రీ కె. సుబ్బారావు సూచించారు.

డిగ్రీకాలేజి కమిటీకి శాసనసభ్యులు శ్రీ వై. తిమారెడ్డి కరతాళధ్వనుల మధ్య ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. శ్రీ ఎస్. ఎస్. కృష్ణమూర్తి కార్యదర్శిగా శ్రీ హెచ్. నాగరాజ కోశాధికారిగా శ్రీ సి. ఇ. లక్ష్మీనారాయణ ఉపాధ్యక్షులుగా, శ్రీ జి. ఆంజనేయులు సంయుక్త కార్యదర్శిగా, శ్రీ వై. టి. ప్రభాకర రెడ్డి, శ్రీ మెకవాయి గోవిందరెడ్డి, శ్రీ ఆర్. శివానంద మరియు శ్రీ బి. రామారావాంజనేయులు గారలు డైరెక్టర్లుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

డిగ్రీ కాలేజి జనరల్ బాడీ 20 మంది సభ్యులతో ప్రారంభించ బడినప్పటికి మరికొందరు యుత్సాహవంతులు సభ్యులై కాలేజి అభివృద్ధికి తోడ్పడాలని ప్రిన్సిపాల్ శ్రీ శేషన్న అభ్యర్థించారు.

జూనియర్ కాలేజి ఇంగ్లీషు అధ్యాపకులు శ్రీ నాగప్ప వందన సమర్పణ చేశారు.

గుత్తి భారత సేవక్ సమాజ్ కార్యక్రమాలు

గుత్తి, మార్చి 18:

గుత్తిలో 1956 వ సంవత్సరము నుంచి భారత సేవక్ సమాజ సంఘం సేవా కార్యక్రమాలను చేస్తూనే వచ్చింది. భారత్ సేవక్ సమాజ రిటోరియం నిర్మించి అందులో సాంస్కృతిక కార్యక్రమములు, పెళ్ళిళ్ళు నిర్వహిస్తున్నారు. ఈ రిటోరియం ఆదరణముతోనే సర్వజన పాఠశాల నడుపుతున్నారు. స్థానిక అడ్వకేట్ శ్రీ ఎస్. శివరావు అధ్యక్షుడుగా, శ్రీ వై. రాజచంద్రయ్య సెక్రెటరీగా భారత్ సేవక్ సమాజ కార్యకలాపాల నిర్వహణకు ఒక కమిటీ ఏర్పాటు అవసరం. ఈ కమిటీ చిన్నపిల్లల పాఠశాల నిర్వహణ, మహమ్మదీయ మరియు ఇతర కులాలకు చెందిన స్త్రీలకు కుట్టు పని మరియు చేతి పనులకు సంబంధించి తరగతులను నిర్వహించుట, పహిళలకు అంబరీ చర్కా పదికే పోటీలను కలుగజేయుట వంటి సంఘ సేవా కార్యక్రమములను చేపడతారు. ప్రస్తుతము గుత్తి రైల్వే స్టేషన్‌లో భారత్ సేవక్ సమాజ ఆధ్వర్యమున ఒక పాఠశాల నడుపబడుతుంది.

కేంద్ర భారత్ సేవక్ సమాజ జనరల్ సెక్రెటరీ శ్రీ టి. రామచంద్ర ఇటీవల గుత్తి సందర్శించినప్పుడు గుత్తి భారత్ సేవక్ సమాజ కార్యక్రమాలను, ఉద్దేశ్యములను ప్రస్తుతించారు. ముఖ్యంగా వెనుకబడిన తరగతులకు చెందిన పిల్లల యొక్క విద్యాభివృద్ధికి, వారి సంక్షేమానికి భారత్ సేవక్ సమాజ ప్రత్యేక కృషి జరపాలని కూడ శ్రీ రామచంద్రన్ అన్నారు.

కరువుప్రాంతాల విద్యార్థులకు ఫీజు మాఫీ

హైదరాబాద్, మార్చి 18:

కరువుపీడిత ప్రాంతాల్లో చదువుతున్న కరువు ప్రాంతాల విద్యార్థులకు ఫీజులు మాఫీ చేస్తామని విద్యాశాఖామంత్రి శ్రీ భవనం వెంకటరామ రెడ్డి మంగళవారం శాసన సభలో ప్రకటించారు.

నరముల బలహీనత, గుప్తరోగములకు ఉత్తమ చికిత్స

పరిక్షోభకత్వ, యువ్వనము, సంతానాపత్య జీవితమునకు పెండ్లి ముందు పెండ్లి తర్వాత సంప్రదించండి.

Dr. Z. H. రాయ్ (Govt. Regd.)

డా. కె. శేషదాసు (Govt. Regd)

ఆసియా క్లినిక్, R.T.C.X రోడ్, సంధ్యాటాకీసుఎదుట, హైదరాబాద్ కృష్ణా టాకీసు వద్ద, కడప — 1.

(ఆదివారం సెలవు లేదు, సంప్రదించండి.

అనంతపురంజిల్లా

అనంతపురంలో కళాశాల లలితకళాసంఘం వార్షికోత్సవం

అనంతపురం, మార్చి 18

పట్టణంలోని ప్రభుత్వ లలిత కళాసంఘం వార్షికోత్సవం ఇటీవల జరిగింది. సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ వెంకట రెడ్డి అతిథులను సభికులకు పరిచయం చేశారు. కళాశాల అధ్యక్షుడు శ్రీ పి. ఎస్. రామచంద్ర అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు.

ముఖ్య అతిథిగా వచ్చిన సినీనటుడు శ్రీ సత్యేంద్ర కుమార్ మాట్లాడుతూ ఏ కాలంలోనైనా పోషణ లేనిదే కళారాధనకు తరదన్నారు. తాను నటించిన చిత్రాల నుండి కొన్ని అంశాలను అభినయించి ప్రేక్షకులను ఆనందపరచారు. సంఘం సభ్యుడు శ్రీ ఎస్. లక్ష్మీరెడ్డి విజేతల పేర్లు చదువగా, తెలుగు ప్రొఫెసర్ డా. ఎం. ఎల్. గురప్ప చౌదరి బహుమతి ప్రదానం చేశారు. శ్రీ పి. రామకృష్ణారావు వినోద కార్యక్రమాలను నిర్వహించారు. సహాయ కార్యదర్శి శ్రీ సాలూరి కృష్ణ వందన సమర్పణ చేశారు.

తాడిపత్రి తాలూకా బి.జె.పి. కార్యవర్గ సమావేశం

భారతీయ జనతాపార్టీ తాడిపత్రి తాలూకా కార్యవర్గ సమావేశము ఇటీవల జరిగినది. రాష్ట్ర పార్టీ నాయకులు శ్రీ డి. సూర్య ప్రకాశ రెడ్డి యం. యల్. సి., కార్యవర్గ సభ్యులు శ్రీ సుంకు కృష్ణ, రంగయ్య జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ చెన్నా రామ గోవిందప్ప సమావేశములో ప్రసంగించారు.

సమావేశములో జరిగిన చర్చలో తాలూకా పార్టీ అధ్యక్షులు శ్రీ కంచం పుల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ పాలూరు రామానాయుడు, పట్టణ శాఖ అధ్యక్షులు శ్రీ గొంది కేశవ లక్ష్మి నారాయణ, జనతా యువ మోర్చా తాలూకా అధ్యక్షులు శ్రీ పేలూరు కేశవ చౌదరి పాల్గొన్నారు.

మంచినీటికొరకై మేడ గొట్టపు బావులు మరమ్మత్తులు తక్క నిష్ప్రయోజనమైపోయాయని, వాటి మరమ్మత్తులు సత్వరమే చేపట్టి నీటి ఎద్దడిపిగుర్చిన అనేక గ్రామములలో కొత్తగా గొట్టపు బావులను నిర్మించి మంచినీటి కొరతను తీర్చాలని కోరుతూ తీర్మానించారు పశుగ్రాసం యుక్క కొటాను పెంచి చౌకగా గ్రామములకు పశుగ్రాసమును సరఫరా చేసి పంటికి నీర్పాటు చేయాలని కోరారు.

తాలూకాలో విస్తారముగా యున్న చిన్న, నిమ్న తోటలలో యున్న బావులు ఎండిపోయి రైతులు తమ తోటలనే నరికివేసేకు ప్రమాద పరిస్థితి నీర్పడబోవున్న దృష్ట్యా ప్రభుత్వము వెంటనే డీప్ బోర్వెల్ నీళ్ళను తెప్పించి ఆ పనులను సర్వత్ర పద్ధతిన్నా లేతు చేయుంచి రైతులకు తోడ్పడవలసిన పని విజ్ఞప్తి చేశారు. కరువు పనుల క్రింద చేయుంచే రోడ్డు పనులలో కార్మికులకు నిర్ణయించిన కూలీ రేట్లు సక్రమముగా అందేటట్లు చూడాలని అర్థించారు.

తాడిపత్రిలో ప్రస్తుతము జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న డిగ్రీ కళాశాలకు నూతన భవన నిర్మాణము కొరకు స్థల నిర్ణయమునకు చేసి నిధులను వెంటనే సమకూర్చి భవన నిర్మాణమునకు తోడ్పడవలసినదిగా ప్రభుత్వమును కోరారు.

తాడిపత్రి ప్రభుత్వ ఆస్పత్రిలో రోజు రోజుకు రోగుల సంఖ్య పెరుగుతున్న దృష్ట్యా అదనంగా వైద్యులను నియమించాలని, ఆరు నెలలుగా లేడీ డాక్టరు లేక యిబ్బందికి గురవుతున్నందున డాక్టరును వెంటనే నియమించాలని, పని పిల్లల కొరకై ప్రత్యేక వార్డును నిర్మించాలని, తాడిపత్రి మునిసిపాలిటీకి కరువు పనులకు ఎక్కువ నిధులను కేటాయించాలని అభ్యర్థించారు.

పట్టణ శాఖ కార్యదర్శి శ్రీ కె. సుబ్బరాయుడు వందన సమర్పణ చేశారు.

చెన్నానాయిని కోటలో రు. 7 లక్షల రుణాలు మంజూరు

అనంతపురం జిల్లా చెన్న కొత్తపల్లి తాలూకాలోని చెన్నపు నాయిని కోట గ్రామములో పట్టాదారు రైతులు, పట్టాదారు రైతులు వ్యవసాయ కూలీలు 123 మంది శ్రీ అనంత గ్రామీణ బ్యాంకు చేర్మన్ శ్రీ జి. పాపారావు రూ. 7 లక్షల రుణాలు మంజూరు చేశారు. డి. పి. ఎ. పి. ప్రాజెక్టు అడ్మిని స్ట్రేటర్ శ్రీ యమ్. సెబస్టియన్‌రాజ అంధ్రులో సుమారు రూ. 3 లక్షల మేరకు సబ్సిడీలను అకరాడిక్కడే మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశము నందు సిండికేటు బ్యాంకు డిస్ట్రిక్టు మేనేజరు శ్రీ రామారావు, సిండికేటు బ్యాంకు మేనేజరు శ్రీ కె. జయగోపాల్, బ్యాంకు ఆఫీసర్ శ్రీ జి. హరినారాయణస్వామి, యల్. ఆర్. జి. స్కూల్ మేనేజిమెంట్‌కు చెందిన ఫాదర్ సుపీరియర్ జనరల్యు, రాయలసీమ అభివృద్ధి సంస్థ ప్రతినిధులు ప్రసంగించారు.

శ్రీ అనంత గ్రామీణ బ్యాంకు అభివృద్ధి విభాగ అధికారి శ్రీ యం. రమేశ్‌బాబు సభలో మాట్లాడుతూ సంవత్సరానికి తమ బ్యాంకు 40 శాఖలు స్థాపించడంవలన దవి, వాటి ద్వారా కనీసం 3 కోట్ల బుణాలను మంజూరు చేయ సంకల్పించినదని చెప్పారు.

సమావేశానంతరం శ్రీ అనంత గ్రామీణ బ్యాంక్ అనంతపురం శాఖ కృషి సహకారి శ్రీ కృష్ణయ్య వందన సమర్పణ గావించారు.

ఎల్. ఐ. సి. బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 18

రాష్ట్రపతి ఎల్. ఐ. సి. సబ్సిడిరీ వేతనాలను పునర్వ్యవస్థీకరించే జీవిత బీమా సంస్థ [సవరణ] బిల్లుకై సంతకం చేశారు.

2 వ వారం

మరోప్రొడక్షన్స్

అత్తింటిపాలు

ఉమన్‌కలర్



నిర్మాత డి. రామానాయుడు దర్శకత్వం కె. బాపయ్య

పత్రికా సౌకర్యం లిల్లీ. LV-R ఫిలింస్, త్రి ఉషా పిక్చర్స్, ఏలూరు

నవయుగ విజయా సురేష్ పిక్చర్స్

ఈరోజు రాత్రి 8-30 గంటలకు ఆకాశవాణి హైద్రాబాదు, విజయవాడ స్టేషన్ లపై వివిధ భారతిలో చిత్ర సంగీత కార్యక్రమం "భాగ్యలక్ష్మి గాన మాధురి" వినండి.

భాగ్యలక్ష్మి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లాటరీ

ఉగాది కొత్త ఆలోచనలకు పునాది కోరికల సాఫల్యానికి నాంది.

భాగ్యలక్ష్మి తో ప్రారంభించండి!

ఉగాది బంపర్ బహుమతి: రూ. 10,00,000

5 మొదటి బహుమతులు: రూ. 1,00,000/-

టికెట్ ఖరీదు రు 2/- ఒక్కొక్కటి

ఉగాది బంపర్ డ్రా: 8-4-81

గుంటూరులో

ASP/B/819/TEL

శాసన సభలో వరి కంకులు

ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాద్, మార్చి 18

రాష్ట్ర శాసనసభలో బుధవారం వరి కంకులు ప్రత్యక్షం కావడంతో సభ్యులు ఆశ్చర్యచకితులయ్యారు. కాంగ్రెస్ [ఐ] సభ్యుడు శ్రీ బూరుగడ్డ నిరంజనరావు దోమ తెలులకు గురియైన వరి కంకుల కట్టను సభలోకి తెచ్చారు.

డెల్టా ప్రాంతంలో దోమ తెలుల వల్ల, పంట దిగుబడి 50 శాతానికి పడిపోయిందని శ్రీ నిరంజనరావు చెబుతూ, వరి కంకులను పరిశీలించవలసిందిగా ఒక కట్టను సభాపతికి పంపారు.

నవయుగ

ఆంధ్రపత్రిక - గురువారం మార్చి 19, 1981